జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



కృష్ణ | శనివారం 23 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 67 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్నచోట్ల సెలవులు ప్రకటించండి

- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం
- ఎండలు, వడగాలుల తీవ్రతపై సీఎం చంద్రబాబు సమీక్ష
- టెంట్లు, చల్లని నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ఇచ్చేలా చూడాలన్న సీఎం
- తీవ్ర ఉష్ణోగ్రత ఉన్నచోట్ల సెలవులు ప్రకటించేలా చూడాలని సీఎం దిశానిర్దేశం



**అమరావతి**

రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు నిరంతరం హెచ్చరికలు పంపాలని సూచించారు. ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు, వడ గాల్పుల నేపథ్యంలో ప్రజారోగ్యం, వారి భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు. తీవ్రస్థాయి ఎల్?నినో కారణంగా హీట్ వేవ్ తీవ్రత కూడా గణనీయంగా పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీగా ఉన్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సీఎం స్పష్టం చేశారు. వడగాలుల నుంచి ఎలా రక్షించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా - మిగతా3లో



## ఉపాధి కల్పన మా బ్రాండ్ గొడ్డలి జగన్ బ్రాండ్

- మంత్రి నారా లోకేశ్
- కడప జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటన
- టి.కోడూరులో 600 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ప్రారంభించిన మంత్రి లోకేశ్
- రూ.2,400 కోట్లతో సోలార్ ప్లాంట్లు నిర్మించిన ఎస్ఏఈఎల్ సంస్థ

**అమరావతి**

డబుల్ ఇంజిన్ సర్కారు పవర్ ఎలా ఉంటుందో జమ్మలమడుగుకు వచ్చిన సోలార్ పరిశ్రమే నిదర్శనమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మిగిలిన నియోజకవర్గాలు మాకో పరిశ్రమ కావాలని అడుగుతుంటే జమ్మలమడుగును వెతుక్కుంటూ కంపెనీలు వస్తున్నాయని గుర్తు చేశారు. కడప జిల్లా కొండాపురం మండలం టి.కోడూరులో నిర్మించిన 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మంత్రులు గొట్టిపాటి రవి, సవిత, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి - మిగతా3లో

## భారత్, సైప్రస్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి

- కొత్త వేగాన్ని అందించడానికి రెడీ: మోదీ
- ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్
- ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్న అనుబంధం
- భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం- భారత్‌కు మద్దతు



## 2028 డిసెంబర్‌లోపు అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలి



- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం
- రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులను వేగవంతం చేయాలని దిశానిర్దేశం
- ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి ప్రాజెక్టుల గ్రౌండింగ్ - 2028 చివరినాటికి ఉత్పత్తి

**అమరావతి**

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి సీఎం చంద్రబాబు కొత్త బాటలు వేశారు. రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడుల గ్రౌండింగ్‌ను సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని, 2028 డిసెంబరు లోపు అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త అధ్యాయానికి - మిగతా3లో

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- సమాజసేవను శిక్షగా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ
- సమాజసేవను శిక్షగా విధించే విధివిధానాలు ఆమోదిస్తూ ఉత్తర్వులు
- హైకోర్టు మార్గదర్శకాలను ఆమోదిస్తూ జీవో ఇచ్చిన రాష్ట్ర హోంశాఖ
- నేరస్వభావం మేరకు శిక్షలు విధించనున్న న్యాయస్థానాలు

## 47 నాటౌట్!

- తెలుగురాష్ట్రాల్లో భానుడి ఉగ్రరూపం..
- ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్.. ఆ టైంలో బయటకొస్తే..
- గత రెండ్రోజులుగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సూర్యుడు చుక్కలు చూపిస్తున్నారు
- ఉదయం 8 అయిందంటే చాలూ భానుడి భగభగలతో జనాలు ఉక్కిరికిబిక్కిరి అవుతున్నారు
- కొన్ని జిల్లాల్లో అయితే ఏకంగా మునుపెన్నడూ లేని విధంగా 47 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.
- ఎండల పట్ల జనాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.




**హైదరాబాద్/అమరావతి**

తెలుగురాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 అయితే చాలూ భానుడు అగ్నిగోళంగా మారిపోతున్నాయి. దీంతో ప్రజలు అడుగుబయటపెట్టాలంటేనే భయపడిపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 43 నుంచి 47 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా భద్రాచలంలో దాదాపు 47 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే రాబోయే ఒకటి రెండ్రోజు పాటు పరిస్థితి ఇలానే ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఆ తర్వాత రుతుపవనాల రాకతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం చల్లబడే అవకాశం - మిగతా3లో

## నీట్ లీక్‌పై 'ప్రధాన మంత్రి', 'మంత్రి ప్రధాన్' జవాబుదారీగా ఉండాలి

- ఎన్టీఏ ఒక నేషనల్ ట్రామా ఎజెన్సీగా మారిందని కాంగ్రెస్ విమర్శ
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షల్లో జరిగిన విస్తృత అవకతవకలకు సంబంధించిన సాక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం, ఇతర వ్యవస్థలు అణచివేయడానికి ప్రయత్నిస్తున్నాయి
- నీట్ నిర్వహించే పరీక్షల్లో విచ్చలవిడిగా జరుగుతున్న అవకతవకలు, మోసాలను దాచిపెట్టేందుకు పేపర్ లీక్ మాఫియాతో కుమ్మక్కవుతున్నాయి.
- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్



## 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్



- బంగ్లా, పాక్ సరిహద్దులు ఇక సేఫ్?!
- వచ్చే ఏడాదిలో 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టును ప్రారంభించనున్న కేంద్రం
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడి
- బీఎస్ఎఫ్ ఏర్పడిన 60వ సంవత్సరంలో మేము ఈ స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాం
- పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను అభేద్యంగా మారుస్తామని బీఎస్ఎఫ్ దళాలకు నేను హామీ ఇస్తున్నాను

# 47 నాటౌట్..



-మొదటిపేజీ తరువాయి

ఉన్నట్టు తెలుస్తోంది.

ఇక భారీ ఉష్ణోగ్రతల నేపథయంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తోపాటు నల్గొండ ఖమ్మం జిల్లాలో రెడ్ అల్లర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. అలాగే రాష్ట్రంలో మరి కోన్ని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటితే పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఒక్కరోజులోనే రెండు నుంచి మూడు డిగ్రీలు ఉష్ణోగ్రతలు పెరిగినట్టు తెలిపింది.

అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ తెలంగాణ తరహా వాతావరణ పరిస్థితులే కనిపిస్తున్నాయి. అక్కడ కూడా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రలు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు 44 నుండి 47 వరకు నమోదయ్యే అవకాశం ఉంది. ఇక గురువారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఈ సీజన్‌లోనే అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదైనట్టు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉదయం అంతా ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన జనాలకు పలు జిల్లాల్లో రాత్రి కురిసిన వర్షం ఉపశమనం కలిగింది. ఇవాళ కూడా పలు జిల్లాల్లో ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

దేశ వ్యాప్తంగా నమోదవుతున్న భారీ ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించింది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలి. ఓఆర్ఎస్, లవణాలు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవడం మంచిదని పేర్కొంది.

# 2028 డిసెంబర్‌లోపు అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. రాష్ట్రానికి వచ్చిన రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులను వేగవంతం చేస్తూ, ఈ ఏడాది సెప్టెంబరు నాటికి ప్రాజెక్టుల గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పర్యాటక, ఐటీ రంగాల నుంచి గ్రీన్ ఎనర్జీ వరకు అన్ని రంగాల్లోనూ 2028 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మంత్రంతో రాష్ట్ర యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎంఓయూల స్థితిగతులు, ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి నారా లోకేశ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 23 నెలల్లో రూ.21,64,258 కోట్ల విలువైన 756 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, వీటితో 21,20,567 ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

**282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం**

ఇప్పటివరకు రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి మొత్తం 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.4.32 లక్షల కోట్లు, 2025–26లో రూ.4.72 లక్షల కోట్లు, 2026–27లో ఈనెల వరకు రూ.2.39 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటిలో ఇప్పటికే 114 ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యాయి. 2026 సెప్టెంబరు నాటికి అన్ని ప్రాజెక్టుల గ్రౌండింగ్ లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు.

**మూడు రోజుల్లో 2 వేల ఎకరాల రిజిస్ట్రేషన్**

పర్యావరణం సహా ఇతర అనుమతులు, విద్యుత్, నీరు, రహదారులు వంటి మౌలిక వసతులు, భూముల రిజిస్ట్రేషన్, స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సీఎం చెప్పారు. బీపీసీఎల్, ఇండోసోల్, శ్రీ సిటీ ఫేజ్–×× వంటి ప్రాజెక్టులకు భూసేకరణ వేగంగా కొనసాగుతోందని అధికారులు వివరించారు. బీపీసీఎల్ ప్రాజెక్టుకు అవసరమైన 3 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ కేవలం మూడు రోజుల్లో పూర్తి చేశామన్నారు.

**సింగిల్ పోర్టల్ డ్యాష్‌బోర్డు**

ప్రాజెక్టుల గ్రౌండింగ్, అనుమతులు, ఉద్యోగాల కల్పనపై సింగిల్ పోర్టల్‌లో డ్యాష్‌బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. భూ కేటాయింపుల్లో తొలుత పర్యాటక ప్రాజెక్టులకు, ఆ తర్వాత ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. టూరిజం, ఐటీ ప్రాజెక్టులకు మల్టీపర్పస్ భవనాల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

**'గోవా ప్లస్'గా సూర్యలంక**

సూర్యలంక బీచ్ ఫ్రంట్‌ను 'గోవా ప్లస్'గా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేయాలని, బాపట్ల బీచ్‌కు త్వరలో మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 21 ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం ప్రాజెక్టు వేగంగా చేపట్టాలన్నారు. ఐటీ ప్రాజెక్టులు 18 నెలల్లో కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని స్పష్టం చేశారు.

**160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం**

సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ తయారీ ప్రాజెక్టులను ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు. ట్రాన్స్‌మిషన్‌తో పాటు సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని, 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలన్నారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు.

**ఫుడ్ ప్రాసెసింగ్, షిప్ బిల్డింగ్‌పై ఫోకస్**

2027 డిసెంబరు నాటికి 46 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు ఉత్పత్తి ప్రారంభించేలా పారిశ్రామికవేత్తలతో నిరంతరం సంప్రదింపులు చేయాలన్నారు. షిప్ బిల్డింగ్ సెంటర్, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు.

**పర్యావరణ హిత టెక్నాలజీ వాడాలి**

ప్రాజెక్టుల్లో పర్యావరణ హిత టెక్నాలజీ వినియోగించాలని సీఎం సూచించారు. తీర ప్రాంతాల్లో కాలుష్య కారకాలను సముద్రంలోకి విడిచిపెట్టకుండా చూడాలన్నారు. సూర్యలంక, నెల్లూరు మైపాడు బీచ్‌ల్లో పరిశుభ్రత పాటించాలని హెచ్చరించారు.

ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ యాక్ట్: పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ఏర్పాటులో త్వరితగతిన కార్యాచరణ చేపట్టాలని, ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ యాక్ట్ వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశించారు. ఉత్పత్తుల నాణ్యత, ప్రొడక్ట్ పర్ఫెక్షన్‌పై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలన్నారు.

**ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ**

పరిశ్రమల గ్రౌండింగ్ వేగవంతం కోసం మంత్రుల కమిటీ కృషి చేస్తుండగా, విదేశాల నుంచి వచ్చే పెట్టుబడుల వివరాలను ఈడీబీ సేకరిస్తోంది. అన్ని శాఖల పెండింగ్ అంశాల పరిష్కారానికి ఐటీ పోర్టల్ అభివృద్ధి చేశారు. మంత్రి లోకేశ్ నేతృత్వంలోని కమిటీ ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహిస్తోంది. ప్రాజెక్టుల వేగవంతమైన గ్రౌండింగ్ కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఉపాధి కల్పన మా బ్రాండ్ గొడ్డలి జగన్ బ్రాండ్

-మొదటిపేజీ తరువాయి




ప్రారంభించారు. రూ.2,400 కోట్ల వ్యయంతో ప్లాంట్లు నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ సంస్థను అభినందించారు. పరిశ్రమకు భూములిచ్చిన రైతుల త్యాగాలను మరిచిపోమని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ తీరుపై లోకేశ్ సెటైర్లు వేశారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడమే తమ అజెండా అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ ఛార్జీలు తగ్గించే దిశగా గొట్టిపాటి కృషి చేస్తున్నారని తెలిపారు. "11 నెలల్లో ప్రాజెక్టు సాధించడం వెనుక రైతుల త్యాగం ఉంది. ఆంధ్ర రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఈ ప్రాంతానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ఉపాధి కల్పన చంద్రబాబు వల్ల మాత్రమే సాధ్యం. ఉపాధి కల్పన మా బ్రాండు, గొడ్డలి జగన్ బ్రాండు. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు నిర్మిస్తున్నాం. తిరుపతికి రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ కంపెనీలు వస్తున్నాయి. గత పాలకులు కంపెనీలను తరిమేశారు. మీరు ఎలాంటి భరోసా ఇస్తారని ప్రశ్నించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపిస్తామని హామీ ఇచ్చాం. విధ్వంసం చేయడం నిమిషం పని, నిర్మించడం ఎంతో కష్టం" అని లోకేశ్ అన్నారు.

**రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాలి**

రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాల్సిన అవసరముందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ సీఎం చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరు మండలం పెనికలపాడులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని లోకేశ్ సందర్శించారు. సమీకృత సేంద్రియ సాగు చేస్తున్న రైతు మునగాల ద్వారకానాథ రెడ్డి, ఆయన సోదరుడు రమణారెడ్డి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడానికి గల కారణాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామంలో 70 ఏళ్ల వయసున్న సేంద్రియ రైతు లక్ష్మినారాయణను స్ఫూర్తిగా తీసుకుని తాము సేంద్రియ సాగు చేస్తున్నామని వివరించారు. మొదట ఒడిదొడుకులు ఎదుర్కొన్నా వ్యవసాయ అధికారుల ప్రోత్సాహంతో నిలదొక్కుకున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో రైతు ద్వారకానాథరెడ్డి కుటుంబసభ్యులు ఇచ్చిన మామిడి పండును లోకేశ్ రుచి చూశారు.

**సేంద్రియ సాగు చేస్తూ స్థిరమైన ఆదాయం**

ఉమ్మడి కుటుంబానికి చెందిన 17 ఎకరాల్లో ద్వారకానాథ్‌రెడ్డి, రమణారెడ్డి ప్రకృతి సేద్యం చేస్తున్నారు. పంటలు, పశుపోషణ, కోళ్లు, చేపల పెంపకం వంటి వాటిని ఒకదానికొకటి అనుసంధానం చేసి సమీకృత సేంద్రియ సాగు చేస్తూ స్థిరమైన ఆదాయం అర్జిస్తున్నారు. తమ పొలంలో మామిడి, బత్తాయి, ఉసిరి, కొబ్బరి, చిన్న నిమ్మ, నేరేడు, జామ, మునగ, రామాఫలం, సీతాఫలం పంటల సాగుతో పాటు 250 వరకు నాటుకోళ్ల పెంపకం, 60 వరకు పొట్టేళ్లు, చేపల సాగు చేస్తున్నారు. "విద్యుత్ ఛార్జీలు తగ్గించే దిశగా గొట్టిపాటి కృషి చేస్తున్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం అహర్నిశలు సవిత కృషి చేస్తున్నారు. ప్రాజెక్టును 11 నెలల్లో సాధించడం వెనుక రైతుల త్యాగం ఉంది. ఆంధ్ర రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు వస్తున్నాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు నిర్మిస్తున్నాం. తిరుపతికి రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ కంపెనీలు వస్తున్నాయి. రాయలసీమను రత్నాల సీమగా మార్చడమే మా అజెండా. ప్రభుత్వం కొనసాగింపు అనేది రాష్ట్రానికి చాలా అవసరం. 20 లక్షల మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నాం. విన్–విన్ విధానంలో కలిసికట్టుగా పనిచేసి చరిత్ర సృష్టిద్దాం. పరిశ్రమ భాగస్వామ్యంలో దీర్ఘకాల ప్రయాణానికి తొలి అడుగు. జమ్మలమడుగులో సోలార్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. జమ్మలమడుగు యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తాం. యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి." – నారా లోకేశ్, మంత్రి

## తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్నచోట్ల సెలవులు ప్రకటించండి

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలని నిర్దేశించారు. ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 1349 హీట్ షెల్టర్లు, చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. 446 ట్రాఫిక్ జంక్షన్లలో వాహనదారులు, పోలీసులకు నీడ కల్పించేలా ఏర్పాట్లు చేశామన్నారు. మరోవైపు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో నీటిని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

**ఎక్కడా తాగు నీటి కొరత రాకూడదు**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చూడాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. 2015లో బలమైన ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో 50.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని, ఈ ఏడాదిలోనూ ఎల్ నినో ప్రభావంతో ఇప్పటి వరకూ 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు రాష్ట్రంలో నమోదు అయినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.

గడిచిన మూడు రోజులుగా 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు సూచించారు. భూగర్భ జలాలు పెరిగితే పచ్చదనం పెరుగుతుందని తద్వారా తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి కొంత మేర ఉపశమన లభిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. అన్నమయ్య జిల్లానే దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని వెల్లడించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే అన్నమయ్య జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రత నమోదైందని స్పష్టం చేశారు. తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో హెచ్చరికలు, అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సమాచారం చేరవేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

వచ్చే వారం రోజుల పాటు నిత్యం ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, పురపాలక, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**బయటికొస్తే మంటలు, ఇళ్లలోకి సెగలు**

ఎండలతో రాష్ట్రం భగ్గుమంటోంది. ఇల్లు దాటి బయటకొస్తేనే కాదు ఇంటి లోపలా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోయాయి. నిప్పుల కుంపటి ముందున్నట్లు ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. 2 రోజులుగా పల్నాడు జిల్లా భగ్గుమంటోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా పిడుగురాళ్లలో బుధవారం 47.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైతే గురువారం ఏకంగా 48.1 డిగ్రీలకు చేరింది. ఇదే జిల్లా అచ్చంపేటలోనూ 47.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రానికైనా వాతావరణం మారుతుందని ఆశిస్తున్న ప్రజలకు రాత్రయినా ఉక్కపోతలు తగ్గట్లేదు.

**రాష్ట్రంలో నేడు పలుచోట్ల తీవ్రమైన ఎండలు, వడగాలులు :**

ఇవాళ ప.గో.జిల్లా తణుకులో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో 44.7 డిగ్రీలు
పిడుగురాళ్లలో 43.8, సాలూరులో 42.4, విశాఖ రూరల్‌లో 42.1 డిగ్రీలు
15 జిల్లాల పరిధిలోని 67 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
రేపు, ఎల్లుండి 13 మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం
రేపు ఉమ్మడి తూ.గో., ప.గో. జిల్లాల్లో 46–48 డిగ్రీలు నమోదయ్యే అవకాశం
రేపు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో 46–48 డిగ్రీలు నమోదయ్యే అవకాశం
ద్రోణి ప్రభావంతో రాయలసీమలో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం




రాష్ట్రంలో సమాజ సేవను(కమ్యూనిటీ సర్వీసు) శిక్షగా విధించే విధివిధానాలను ఆమోదిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. భారతీయ న్యాయసంహిత, నాగరిక సురక్ష సంహితల ఆధారంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన మార్గదర్శకాలను ఆమోదిస్తూ జీవో 108 ని రాష్ట్ర హోంశాఖ విడుదల చేసింది. అందులో భాగంగా నేర స్వభావాన్ని బట్టి ఒకరోజు నుంచి 31 రోజులు, అలాగే 40 గంటల నుంచి 240 గంటల వరకు సమాజసేవ శిక్షలను న్యాయస్థానాలు విధించేందుకు ఇకపై వీలు కలుగుతుంది. ఆసుపత్రులు, మున్సిపాలిటీలు, జంతుప్రదర్శన శాలలు, పబ్లిక్ పార్కులు, ప్రభుత్వ విద్యాసంస్థలు, లైబ్రరీలు, పోలీసు ట్రాఫిక్ నియంత్రణ వంటి వాటిల్లో పనిచేయడాన్ని సమాజ సేవను శిక్షలుగా విధించేందుకు అవకాశం కల్పించారు.

**తప్పు చేసిన వారిలో పరివర్తన**

చిన్న చిన్న నేరాలకు జైలు శిక్షలకు బదులుగా సమాజసేవను శిక్షగా విధించే విధానం ఇప్పటికే పలు దేశాల్లో అమల్లో ఉంది. దీనివల్ల తప్పు చేసిన వారిలో పరివర్తన రావడంతో పాటు సమాజానికి మేలు జరుగుతుంది.

సేవలు అందించే ప్రదేశాలు : కోర్టుల ఆదేశాల మేరకు నేరస్థులు కింది విభాగాల్లో సేవలు అందించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
మున్సిపల్ కార్యాలయాలు, పారిశుద్ధ్య విభాగాలు
ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయాలు
పబ్లిక్ పార్కులు, జూ పార్కులు
ట్రాఫిక్ నియంత్రణ, సహాయక చర్యలు

**శిక్షా కాలం**

నేరం యొక్క తీవ్రతను బట్టి న్యాయస్థానాలు 1 రోజు నుంచి 31 రోజుల వరకు ఈ శిక్షను విధిస్తాయి. అలాగే రోజువారీగా 40 నుంచి 240 గంటల వరకు సమాజసేవ చేయాల్సి ఉంటుంది.

**ఎలాంటి నేరాలు**

చిన్న చిన్న దొంగతనాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడం, చిన్నపాటి గొడవలు వంటి కేసుల్లో ఈ శిక్షను విధిస్తారు. అలాగే పరువు నష్టం లాంటి మైనర్ కేసుల్లో మొదటిసారి దోషులుగా తేలిన వారికి ఈ శిక్షలను విధించే అవకాశం ఉంది.

ఎలాంటి సేవలు : దోషులుగా తేలిన వారు స్థానిక ఆసుపత్రులలో సహాయకులుగా పనిచేయడం, రోడ్లు, పబ్లిక్ పార్కులు శుభ్రపరచడం, వృద్ధులకు సహాయం చేయడం, మొక్కలు నాటడం, ట్రాఫిక్ నియంత్రణ, సహాయక చర్యలు వంటి పనులు చేయాల్సి ఉంటుంది.

ప్రధాన ఉద్దేశం : నేరస్థులలో పశ్చాత్తాపాన్ని కలిగించడం, వారిని సామాజిక బాధ్యత గల వ్యక్తులుగా మార్చడం, జైళ్లపై భారాన్ని తగ్గించడం ఈ విధానం యొక్క ముఖ్య ఉద్దేశం.

లాభాలు: దీని ద్వారా నేరస్థులకు జైలు వాతావరణం దూరమవుతుంది. అలాగే వారిలో సామాజిక బాధ్యత, పశ్చాత్తాపం పెంపొందుతాయి.

# బొద్దింకలు కాదు గంధకపు రవ్వలు ప్రశ్నించే యువతపై పెరుగుతున్న వ్యవస్థల అసహనం ఐఎచ్.ఆర్.ఎఫ్ డైరెక్టర్ టి.అంజినయ్య



**మే 22 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** ఉద్యోగం దొరకని కొందరు యువకులు బొద్దింకల్లా మారి సోషల్ మీడియా, మీడియా, ఆర్టీఐ కార్యకర్తలుగా వ్యవస్థపై బొద్దింకల్లా దాడి చేస్తున్నారు వీరంతా పరాన్నజీవులు-దేశ అత్యున్నత న్యాయవ్యవస్థను ప్రతినిధ్యం వహించే స్థాయిలో ఉన్న వ్యక్తి నోట ఈ వ్యాఖ్యలు రావడం సహజంగానే దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. తర్వాత వివరణలు వచ్చినా, అందరినీ ఉద్దేశించి కాదు అని చెప్పినా, ఆ మాటలు ఇప్పటికే కోట్లాది నిరుద్యోగ యువత మనసుల్లో గాయంగా మిగిలిపోయాయి. ఎందుకంటే ఈ దేశంలో నిరుద్యోగం ఇప్పుడు కేవలం ఆర్థిక సమస్య కాదు అది ఒక సామాజిక సంక్షోభంగా మారుతోంది.చదివితే ఉద్యోగం వస్తుందని నమ్మి లక్షలు ఖర్చు పెట్టి చదివిన యువత,ఇప్పుడు నోటిఫికేషన్ కోసం,జాబ్ కేలండర్ కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారు. పరీక్షలు రాస్తున్నారు..కోచింగ్ సెంటర్లలో కాలం గడుపుతున్నారు, కుటుంబాల అప్పులు మోస్తున్నారు.కానీ ఉద్యోగాలు మాత్రం కనిపించడం లేదు. ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐయల్ఓ), ఇన్స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్మెంట్ విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో నిరుద్యోగుల్లో దాదాపు 83 శాతం మంది యువతే. అందులో కూడా చదువుకున్న యువతలో నిరుద్యోగం అత్యంత తీవ్రంగా ఉందని నివేదిక చెబుతోంది. మరోవైపు సెంట్రీ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ( సీఎంఐయి) గణాంకాల ప్రకారం దేశంలో యువ నిరుద్యోగం అనేక సందర్భాల్లో 20 శాతానికి పైగా నమోదవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో డిగ్రీ చదివిన యువతకు పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. గత సంవత్సరం ఇంజనీరింగ్ పట్టా తీసుకున్న పది మందిలో 8 మంది నిరుద్యోగులే. ఇది కేవలం గణాంకం కాదు. ప్రతి సంఖ్య వెనుక ఒక కుటుంబం ఉంది.ఒక విరిగిన ఆశ ఉంది.ఒక నిరాశతో ఉన్న యువజీవితం ఉంది.ఒక ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ వస్తే లక్షల అప్లికేషన్లు పడుతున్నాయి. రైల్వే ఉద్యోగాలకు ఇంజినీర్లు దరఖాస్తు చేస్తున్నారు.కానిస్టేబుల్ పోస్టులకు పీజీ విద్యార్థులు పోటీ పడుతున్నారు. ఉపాధ్యాయ పోస్టుల కోసం ఏళ్ల తరబడి కోర్టు కేసులు నడుస్తున్నాయి. నీట్ ఎస్ఎస్సి , రైల్వే , గ్రూప్స్ పరీక్షల నుంచి రాష్ట్ర స్థాయి నియామకాల వరకు పేపర్ లీకులు, పరీక్షల రద్దులు, అవకతవకలు సాధారణ వార్తలుగా మారిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో యువత ఆర్టీఐ లు వేయడం, సోషల్ మీడియాలో ప్రశ్నించడం, ఉద్యమాలు చేయడం ప్రజాస్వామ్యంలో తప్పు కాదు,అవసరం. అది ప్రజాస్వామ్యానికి ఊపిరి. వ్యవస్థ సరిగ్గా పనిచేస్తే ఎవరూ రోడ్లపైకి రావాల్సిన అవసరం ఉండదు. ఉద్యోగాలు లేకపోతే, పరీక్షల్లో అవినీతి జరిగితే,అవకాశాలు కుంచించుకు పోతుంటే యువత ప్రశ్నిస్తుంది. అదే సహజం. కానీ ఇప్పుడు ప్రశ్నించే ప్రతి గొంతును అల్లరి, దేశద్రోహం, సిస్టమ్‌పై దాడి అంటూ చిత్రీకరించడం పెరుగుతోంది. ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటే ఈ దేశంలో యువత బాధలు నిజంగా వినేవారు ఎవరైనా ఉన్నారా ఉద్యోగం అడిగితే దేశభక్తి పాఠాలు హక్కులు అడిగితే ట్రోలింగ్ పరీక్షల్లో న్యాయం అడిగితే లాఠీచార్జ్ ప్రశ్నిస్తే దేశద్రోహ ముద్ర ఇప్పుడు బొద్దింకలు అన్న పోలిక ఇది కేవలం ఒక వ్యాఖ్య వివాదం కాదు. వ్యవస్థ ప్రజల ఆవేదనను,యువత నిరాశను, ప్రజాస్వామ్య హక్కులను ఎలా చూస్తోందో చెప్పే అద్దం. ఈ దేశ చరిత్రలో ప్రతి గొప్ప ఉద్యమం వెనుక యువతే ఉంది. స్వాతంత్ర్య పోరాటం నుంచి విద్యార్థి ఉద్యమాల వరకు, విశాఖ ఉక్కు ఉద్యమం నుంచి నిరుద్యోగ పోరాటాల వరకు యువత ముందుండింది.అదే యువతను ఇప్పుడు అనుమానంతో, అసహనంతో,అవమానంతో చూడటం అత్యంత ప్రమాదకరం.యువతను అవమానించడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు.ఉద్యోగాలు సృష్టించాలి. ప్రభుత్వ ఖాళీలు భర్తీ చేయాలి. పరీక్షల పారదర్శకతను కాపాడాలి. ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలి. ప్రశ్నించే హక్కును అంగీకరించాలి.ఎందుకంటే ఈ దేశ భవిష్యత్తు బొద్దింకలు కాదు అవకాశాల కోసం ఎదురు చూస్తున్న కోట్లాది యువజన శక్తి కామ్రేడ్ లెనిన్ చెప్పినట్టు ఏ దేశంలో అయినా ఎక్కడైనా యువతరం గన్ పౌడర్- చైతన్యం నిప్పురవ్వ ఈ రెండు కలిస్తే మహోజ్వలంగా పేలి ఈ ప్రపంచాన్నే మార్చేస్తుంది. అవును వారు(యువత) తలుచుకుంటే ప్రపం చాన్నే మార్చేస్తారు అని వారు అన్నారు.

# కిశోర బాలికలకు 'జెండర్ సమానత్వం'పై అవగాహన సదస్సు





**హోళగుంద, మే 22, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో కిశోర బాలికల్లో జెండర్ సమానత్వం, బాలల హక్కులపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్, ఎంఈఓ - 2 కబీర్ సాబ్, డాక్టర్ బిందు, పీహెచ్‌సీ డాక్టర్ దోరతి,ఐసీడీఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్లు, మమ్మీ ఫౌండేషన్ నిర్వాహకులు మరియు కిశోర బాలికలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ జెండర్ అంటే కేవలం శారీరక లింగ భేదం కాదనీ సమాజం స్త్రీ-పురుషులకు కేటాయించే పనులు, బాధ్యతలే జెండర్ లక్షణాలని అన్నారు.ఇవి సామాజిక, సాంస్కృతిక అంశాలతో మారిపోతుంటాయని తెలిపారు.సమాజంలో సగం భాగమున్న స్త్రీలను వెనుకకు నెట్టి ఏ సమాజమూ ముందుకు వెళ్లలేదనీ స్త్రీ-పురుషులు సమానంగా అవకాశాలు పొందినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు.18 ఏళ్లలోపు పిల్లలందరికీ ఐక్యరాజ్యసమితి గుర్తించిన 4 ప్రధాన హక్కులు (జీవించే, రక్షణ, అభివృద్ధి చెందే, పాల్గొనే హక్కులు) వర్తిస్తాయనీ,ముఖ్యంగా ఆడపిల్లలను శారీరక, మానసిక వేధింపుల నుంచి కాపాడటం పెద్దల బాధ్యత అని తెలిపారు. పిల్లలు హానికరమైన పనులు, చదువుకు ఆటంకం కలిగించే పనుల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. సమాజ సమగ్రాభివృద్ధికి స్త్రీ- పురుష సమానత్వం ఎంతో కీలకమైనదని అన్నారు.బాలల హక్కుల ఉల్లంఘన లేదా బాల్యవివాహాలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ లైన్ నెంబర్‌కు సమాచారం అందించాలని సదస్సు నిర్వాహకులు కోరారు.

# ఐదు మండలాలబూత్ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో ఎమ్మెల్యే ఎంజీఆర్ సమావేశం





**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** ఐదు మండలాల అధ్యక్షులు, పిఏసిఎస్ అధ్యక్షులు, జడ్పిటిసి, ఎంపీపీ,ఏఎంసీలు, బూత్ -- క్లస్టర్ -- యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎంజీఆర్ ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ అధ్యక్షులు, జడ్పిటిసి, ఎంపీపీ,ఏఎంసీలు,బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు,ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈనెల 27 మరియు 28 తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న "హైబ్రిడ్ మహానాడు" కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి మహానాడు ఒక చారిత్రాత్మక వేదికగా నిలుస్తుందని, నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ అధ్యక్షులు,జడ్పిటిసి, ఎంపీపీ ఏఎంసీలు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యా భౌతికయానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



**మే 22 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** మాసినేని గ్రూప్స్ చైర్మన్... మాసినేని రామయ్య గారు అనారోగ్య సమస్యలతో హైదరాబాదులో హాస్పిటల్ మృతి చెందారు అనంతపురం లో వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పిశీచిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి.అలాగే వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు అని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి పత్రిక విలేకరుల కు తెలిపారు.

# జగన్నన్నను కలసిన కడదరగుంట గ్రామానికి చెందిన ఓబుళపతి దంపతులు



**మే 22 ప్రజాజ్యోతి న్యూస్** తాడేపల్లి క్యాంపు కార్యాలయం లో శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని కలిసిన ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం కడదరకుంట గ్రామానికి చెందిన చిన్న ఓబులపతి,ఇతని భార్య . ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మరియు రాయలసీమ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణయ్ గారి ఆధ్వర్యంలో జగన్ గారి పై ఉన్న నమ్మకంతో, అభిమానం తో జగనన్న ను కలవడం జరిగింది.ఈ కలయికతో ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.అలాగే ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి గారికి మరియు యువనేత ప్రణయ్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియచేసారు.

# బస్టాండ్ సర్కిల్‌లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు వినతి



**హోళగుంద, మే 22, ప్రజా జ్యోతి న్యూస్ -** హోళగుంద మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ నందు తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ హోళగుంద మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్. ఎర్రిస్వామి, జె. ఆంజనేయులు తదితరులు శుక్రవారం ఆలూరు టిడిపి కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. "ప్రజలే దేవుళ్ళు - సమాజమే దేవాలయం" అనే నినాదంతో, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిన మహానుభావుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఆయన విగ్రహాన్ని హోళగుంద గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం కార్యకర్తలు,ప్రజల కల అని ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లకు వివరించారు.కార్యకర్తల, నాయకుల వినతిపై ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి సానుకూలంగా స్పందించారనీ,ప్రజలు,టిడిపి కార్యకర్తల అభీష్టం మేరకు హోళగుంద బస్టాండ్ సర్కిల్ నందు అన్న నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకై అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని వారు భరోసా ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్దే లక్ష్యం

**జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు**




**వజ్రకరూర్ ప్రజాజ్యోతి న్యూస్ మే 22 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** గిరిజన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం వజ్రకరూరు మండలంలోని రూపా నాయక్ తండా (వెంకటంపల్లి తాండా) లో ఆర్ డి టి పాఠశాల ప్రాంగణంలో గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తీ ఆ బా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గిరిజన ప్రజలకు సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా "జన్ భాగిదారి సబ్సే దూర్ సబ్సే పహ్లే" ద్వారా జిల్లాలో కనీస మౌలిక వసతులు లేని తాండాలను గుర్తించడం జరిగిందని అందులో భాగంగా ప్రస్తుత తండాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. అరులైన వారు ప్రభుత్వ పథకాలు పెన్షన్లు, గృహాలు, రేషన్ కార్డులు, జాబ్ కార్డులు హెల్త్ కార్డు తదితర వాటి కోసం దరఖాస్తు చేసుకుంటే మంజూరు కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 18 నుండి 25 వరకు పిఎం జన జాతీయ గ్రామ ఉద్కర్ష అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎంపికైన గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలను ఇతర అభివృద్ధి పనులు కల్పించడం గిరిజనులలో ఆర్థిక సాధికారత కల్పించుట గిరిజనుల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుట ఆరోగ్యకరమైన జీవితం కల్పించుట తదితర అంశాలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతున్నదన్నారు. రూపా నాయక్ తండాలో పీఎం ఏవై కింద 88 గృహాల ప్రతిపాదనలు జరిగాయని అలాగే పంచాయతీరాజ్ శాఖ ద్వారా 62 సిసి రోడ్లు పనులకు సంబంధించి సుమారు రూ.68.8 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా జలజీవన్ మిషన్ సంబంధించి మూడు పనులకు ప్రతిపాదించినట్లు తెలిపారు అలాగే 440 ఇళ్లకు సోలార్ సౌకర్యం కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 0. నుండి 40 ఏళ్ల వయసు వరకు 1605 మంది విద్యార్థులకు సికిసేల్ ఎనిమియా ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. నూతనంగా 2 అంగన్వాడి భవన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ శాఖలైన ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యం, గృహ నిర్మాణం మత్స తదితర శాఖ అధికారులు ఆయా పథకాలను సద్వినియం చేసుకోవాలని గిరిజన తండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శైలజ, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రతాపరెడ్డి , పంచాయతీరాజ్ డి ఈ రసూల్ , పంచాయతీ నోడల్ ఆఫీసర్ డా. కృష్ణమూర్తి నాయక్, డిప్యూటీ ఎంపీడీవో గౌస్, మత్స శాఖాధికారి చంద్రశేఖర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, సమాచార శాఖ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్ , డిపిఎంయు గోపి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గురు ప్రసాద్, డిప్యూటీ హెచ్ ఈ ఓ సత్యనారాయణ, స్థానిక నాయకులు సుబ్రహ్మణ్యం నాయక్, తులసీదాస్ నాయక్, గోపాల్ నాయక్, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చీపురు చేతబట్టి వీధుల్లోకి దిగిన ఎమ్మెల్యే

**ఆపరేషన్ క్లీన్ స్వీప్ తో పరిశుభ్ర బాపట్లకు వేగేశన శ్రీకారం**



**బాపట్ల మే 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణ పరిశుభ్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో బాపట్లలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం శుక్రవారం ఉదయం ముమ్మరంగా ప్రారంభమైంది. పట్టణాన్ని స్వచ్ఛంగా, ఆక్రమణల రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వయంగా రంగంలోకి దిగి పారిశుధ్య పనుల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి దేవాలయం పరిసర ప్రాంతాల్లో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతిలో చీపురు పట్టుకుని రోడ్లపై పేరుకుపోయిన చెత్తను ఊడ్చి, మున్సిపల్ ట్రాక్టర్‌లో వేయడం స్థానికులను ఆకట్టుకుంది. ప్రజాప్రతినిధి స్వయంగా క్షేత్రస్థాయిలో పనిచేయడం చూసిన ప్రజలు, పారిశుధ్య కార్మికులు అభినందనలు తెలిపారు. పరిశుభ్రతతో పాటు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న ఆక్రమణలపై కూడా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ప్రకటన బోర్డులను తొలగించారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కూడా ఆయన ఆదేశాలతో తొలగించడం చర్చనీయాంశమైంది. చట్టం అందరికీ సమానమే అనే సందేశాన్ని ఎమ్మెల్యే చర్యల ద్వారా స్పష్టం చేశారంటూ స్థానికులు అభిప్రాయపడ్డారు. రోడ్డు మార్జిన్ దాటి వ్యాపారం నిర్వహిస్తున్న తోపుడు బండ్ల వ్యాపారులను వెనక్కి జరిపించగా, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి సామగ్రి ఉంచిన దుకాణాల యజమానుల వస్తువులను మున్సిపల్ సిబ్బంది స్వాధీనం చేసుకుని మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. కాలినడకన వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫుట్‌పాత్‌లు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, పరిశుభ్రమైన బాపట్ల నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత. రోడ్లు, ఫుట్‌పాత్‌లు ప్రజల కోసం మాత్రమే. ఆక్రమణలు, అనధికార వ్యాపారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. వ్యాపారులు నియమ నిబంధనలు పాటిస్తూ సహకరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే బాపట్లను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దగలం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో దోపిడీ

**రూ.26.50 లక్షల సైబర్ మోసం ఛేదించిన చీరాల పోలీసులు**

**ముగ్గురు నిందితుల అరెస్ట్.. రూ.10 లక్షల నగదు స్వాధీనం**



**బాపట్ల జూన్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** డిజిటల్ అరెస్ట్ పేరుతో అమాయక ప్రజలను బెదిరించి భారీ మొత్తంలో డబ్బులు దోచుకున్న సైబర్ నేరగాళ్ల ముఠాను బాపట్ల జిల్లా పోలీసులు ఛేదించారు. చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన రూ.26.50 లక్షల సైబర్ మోసం కేసులో విశాఖపట్నానికి చెందిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.10 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను చీరాల డీఎస్పీ ఎం.డి.మొయిన్ వెల్లడించారు. కొత్తపేట గ్రామానికి చెందిన కె.మోహన్‌రావును సోషల్ మీడియా ద్వారా సంప్రదించిన నిందితులు తమను పోలీసులమని పరిచయం చేసుకుని, మనీలాండరింగ్ కేసులో ఇరుక్కున్నారని బెదిరించారు. కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు చెల్లించాలని నమ్మబలికి రూ.26.50 లక్షలు వసూలు చేశారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాలతో చీరాల డీఎస్పీ ఎం.డి.మొయిన్ పర్యవేక్షణలో, చీరాల 2 టౌన్ సీఐ ఎ.శశికుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. బాపట్ల ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలోని టెక్నికల్ బృందం సహాయంతో విశాఖపట్నంలో నిందితులు నాగాల ప్రదీప్ కుమార్ అలియాస్ అర్జునరావు, గండిబోయిన నిల్ కుమార్, బొందలపు గోవింద్‌లను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.10 లక్షల నగదు, రెండు లాప్‌టాప్‌లు, ఆరు మొబైల్ ఫోన్లు, మూడు సిమ్ కార్డులు, మెమరీ కార్డు, పెన్‌డ్రైవ్, పాస్‌పోర్ట్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనే విధానం అసలు లేదని, అపరిచితుల బెదిరింపులకు భయపడి డబ్బులు పంపవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కేసు ఛేదనలో కృషి చేసిన చీరాల 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎ.శశికుమార్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ, ఎస్ఐలు ఎం.వెంకటేశ్వర్లు, నజీమా, ఏఎస్ఐ కె.మురళి, హెడ్ కానిస్టేబుల్ జి.మల్లేష్, కానిస్టేబుళ్లు ఎస్‌కే నాగూర్, ఎం.శ్రీనివాస్, టి.బాలాజీ, సీహెచ్ రాజేష్, ఎస్.ఆంజనేయులు, వి.శివకృష్ణ, మహిళా కానిస్టేబుల్ శివపార్వతి, హోంగార్డ్ ఎం.ప్రభాకర్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## క్యాడర్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.




**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్.పాతపట్నం** నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో క్యాడర్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్యకర్తలే పార్టీ బలానికి మూలస్తంభాలు ఎమ్మెల్యే ఎంజీఆర్ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లను ముందంజలో ఉంచి వారికి పదవులు కట్టబెట్టిన పార్టీ తెలుగుదేశం. శుక్రవారం పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్యాడర్ మీటింగ్‌లో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలకు చేర్చాలని సూచించారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల కృషి వలననే భవిష్యత్తులో పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. అలాగే, నాయకత్వంపై విశ్వాసం ఉంచుకుని సమిష్టిగా ముందుకు సాగితే పార్టీకి విజయాలు ఖాయం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించాలని సూచించారు. "ప్రజల మద్దతే పార్టీకి ప్రాణం... కార్యకర్తలే ఆ బలానికి ఆధారం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతపట్నంలోప్రజాదర్బర్ ఎమ్మెల్యే ఎంజీ ఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.పాతపట్నం** శాసనసభ్యులు వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ శుక్రవారం పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ ప్రజా ధర్బార్ లో, 23 వినతి పత్రాలు స్వీకరించారు .రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు,వృద్ధులు--వికలాంగులు--వితంతువుల వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని, 15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## కొత్తగా వార్డుల విభజన ప్రక్రియలో జరిగిన తప్పిదాలను సరిచేయాలని



**గుంతకల్లు మే 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో కొత్తగా వార్డుల విభజన ప్రక్రియలో జరిగిన తప్పిదాలను సరిచేయాలని మున్సిఫల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కి గుంతకల్లు సిపిఎం పార్టీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో కొత్తగా ఎర్వాటు చేస్తున్న వార్ధులలో 10,17,33,34,40, 41. వార్డులపై సిపిఎం పార్టీ అభ్యంతరం తెలియ చేస్తున్నదని, గుంతకల్లు పట్టణంలో మున్సిఫల్ ఎలక్షన్ వార్డులు పెంచాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో గుంతకల్లు పట్టుణంలో 1నుండి 37 వార్డులుగా ఉన్న వాటిని 48 వార్డులుగా పెంచ డం జరిగింది. పట్టణ వ్యాప్తం గా 11 వార్డులను పెంచారు. మేము 10, 17, 33.34,40, 41. ఈ వార్డులను క్షేత్రస్థాయి లో పరిశీలించగా హద్దులు అన్ని తప్పుల తడకగా ఉంది ఈ వార్డులు విభజన చేసిన అధికారబృందం వార్డులకు వెళ్లి పైపైనే సర్వే చేసినట్టు కనిపిస్తుంది. పైన కనపరిచిన వార్డుల లోనే ఈ పరిస్థితి ఉందా లేదా పట్టణంలో అన్ని వార్డులలో ఇదే పరిస్థితి ఉందా అనేది తెలుసుకోవాల్సి న అవసరం ఉంది. ఎందుకంటే ఒక్కసారి వార్డులు విభజన అయిన తర్వాత కొన్ని సంవత్సరాలు ఈ హద్దులే కొనసాగుతాయి కావున మేము అభ్యంతరం తెలియజేసిన వార్డుల హద్దులు, స్కెచ్, ఇంటి నెంబర్, కాలనీలుగా పూర్తి వివరాలు తెలియపరచాల న్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడ తామన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకె నాగరాజు, సురేంద్ర, పట్టణ కమిటీ సభ్యులు వై.శ్రీనివాసులు, షాష, తిమ్మప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి రేలా ఉత్సవాలను జయప్రదం చేయాలి




**గ్రామసభల్లో గిరిజన సంఘం నాయకుల పిలుపు**

**కూనవరం, మే 22 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరంలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో నిర్వహించనున్న ఆదివాసి రేలా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకటాయపాలెం ఎంపీటీసీ భర్త మడకం పూర్ణయ్యకు, దూగుట్ట వైసీపీ నాయకులు సొందే పాపారావు, పాస్టర్ కనితి బాలరాజుకు, చూచి రేవులగూడెం మాజీ సర్పంచ్‌కు రేలా ఉత్సవ ఆహ్వాన పత్రాలు అందజేసి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. అనంతరం మండలంలోని పొట్లాయిగూడెం, కరకగూడెం, కొండాయిగూడెం, పల్లూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రచార గ్రామసభల్లో ఆదివాసి గిరిజన సంఘం కార్యదర్శి బాబు మాట్లాడుతూ ఆదివాసి ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతి, భాషలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొని రేలా ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. మన చట్టాలు, హక్కులను పరిరక్షించేందుకు ప్రతి కుటుంబం సమేతంగా పాల్గొనాలని, 12 మండలాలకు చెందిన తొమ్మిది తెగల ప్రజలు పాల్గొనే భారీ బహిరంగ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 25, 26 తేదీల్లో జరిగే గిరిజన సంస్కృతి, సంప్రదాయ కార్యక్రమాలను వీక్షించాలని ప్రజలను ఆహ్వానించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మాడెం బాబురావు, మడకం నాగమణి, తెల్లం తమ్మయ్య, తెల్లం కామేష్, కారం కన్నారావు, పీఎన్ఎం రైతు సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పోలవరం జిల్లా అధ్యక్షుల చింతూరు డివిజన్ పర్యటన

**కూనవరంలో నాలుగు మండలాల ముఖ్య నాయకుల సమావేశం**

**కూనవరం, మే 22 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ నూతన పోలవరం జిల్లా అధ్యక్షులు ఉయిక బుల్లికొండలు దొర చింతూరు డివిజన్ పర్యటనలో భాగంగా కూనవరం మండలంలో నాలుగు మండలాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, మండల స్థాయిలో ఐక్యంగా పనిచేస్తూ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే ఎస్.ఐ.ఆర్ అంశంపై నాయకులకు తగు దిశానిర్దేశం చేశారు. నాలుగు మండలాలకు చెందిన నాయకులతో ప్రాంతీయ సమస్యలు, పార్టీ కార్యక్రమాలు, చర్చనీయాంశాలపై సమీక్ష నిర్వహించి సీనియర్ నాయకుల సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. నాలుగు మండలాల అధ్యక్షులు కరక పవన్ కుమార్, నలజాల శ్యామ్ ప్రసాద్, బిట్టా లక్ష్మయ్య రాజు, ముత్యాల రాంబాబులకు జిల్లా అధ్యక్షులు పలు సూచనలు చేశారు. సీనియర్ నాయకులు నోముల రామారావు మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షులు బుల్లికొండలు దొరకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం నాలుగు మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఉయిక బుల్లికొండలు దొరకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య, సీనియర్ నాయకులు నోముల రామారావు, నోముల సత్యనారాయణ, నామాల శ్రీనివాసరావు, బొల్ల ప్రసాద్, గంధం జయమ్మ, కుంజ సత్యనారాయణమ్మ, మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు మోదుగు పెరమయ్య, దుర్గారావు, నాలుగు మండలాల అధ్యక్షులు కరక పవన్ కుమార్, బిట్టా లక్ష్మయ్య రాజు, నలజాల శ్యామ్ ప్రసాద్, ముత్యాల రాంబాబు, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా!..

## జన్ భాగీదారి అభియాన్ కార్యక్రమ ఉద్దేశ్యం!..
## మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానియేల్!..
## జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి!..





**వి.ఆర్.పురం,మే22(ప్రజాజ్యోతి ప్రతినిధి)**జన్ భాగీదారి అభియాన్ కార్యక్రమం అభివృద్దే లక్ష్యంగా,ఈనెల18.వతారీకు నుండి 25.వ తారీకు వరకు కలెక్టర్,పోలవరం జిల్లా,ప్రాజెక్టు అధికారి,ఐ.టి.డి.ఏ,చింతూరు, ఆదేశాల మేరకు"జన్ భాగీదారి అభియాన్"కార్యక్రమంవి.ఆర్.పురం మండలంలోని 12 గ్రామాలలో 18-05-2026 నుండి 25-05-2026 వరకు నిర్వహించబడుతోందని ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానియేల్,స్పష్టం చేశారు.శుక్రవారం,జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా మండల పరిషత్అభివృద్ధి అధికారి పి ఇమ్మానియేల్, మాట్లాడుతూ, వరరామచంద్రాపురం,మండలం,రేఖపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనిఉమ్మడివరం గ్రామంలో"జన్ భాగీదారి కార్యక్రమంఅత్యంత విజయవంతంగా నిర్వహించడం జరిగిందని వివరించారు."జన్ భాగీదారి అంటే ప్రజల భాగస్వామ్యం.ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజలను భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం యొక్కముఖ్య ఉద్దేశం"అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వహించిన కార్యక్రమాలు: 1:-ఐ.ఇ.సి. (ఐ.ఈ.సి) క్యాంపు నిర్వహించడం జరిగింది. 2:-వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 3:-ప్రజల నుండి దరఖాస్తులు, పత్రాలు స్వీకరించడం జరిగింది. 4:-మొక్కలు నాటే కార్యక్రమం (ప్లాంటేషన్ డ్రైవ్) నిర్వహించామని వివరించారు.అనంతరం జన్ భాగీదారి కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామంలో ర్యాలీనిర్వహించారు. ఈర్యాలీ సందర్భంగా గ్రామ సమస్యలను కూడా గుర్తించడం జరిగింది. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ.టీ.సీ, వాళ్ళ రంగారెడ్డి,హాజరై మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనదిశగా కార్యక్రమాలు నిర్వహించడంపై ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో,మండల స్థాయి అధికారులు,ఎ ఐ.సి.డి.ఎస్. సి.డి.పి.ఓ, మల్లిక, సూపర్‌వైజర్ పద్మావతి, ఫీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,ప్రజా ప్రతినిధులు, కూటమినాయకులు,పంచాయతీకార్యదర్శి వై.ఎస్.వి, దుర్గాప్రసాద్,సిబ్బంది. పెద్దసంఖ్యలో గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ గ్రౌండ్ వెలివేషన్ లో దిగువ పేర్కొన్న ప్రతి ఒక్క రైతు పాల్గొనండి

**మే 22 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** కూడేరు మండలం మరుట్ల గ్రామ రైతులందరికీ మా యొక్క నమస్కారములు.. శనివారం అనగా 23-05-2026 వ తేదీ నుండి గ్రౌండ్ వాలిడేషన్ జరుగుతుంది. గ్రౌండ్ వాలిడేశన్ అనగా ఇప్పటి వరకు మీరు చూపించిన సాగు, గట్ల మేరకు తీసుకున్న పాయింట్ల నుండి వచ్చిన విస్తీర్ణం తెలుపుతాము. కావునఈ సర్వే నెంబర్ల 68,69, 70,71, 72,77, 220, 221,222, 223,224, 225,226, 228, 229,230, 231,245,246, 247,249, 250, 251, 252,253,254, 255,256, 257, 258, 259, 260 యందు భూమి కలిగిన రైతులు మరుట్ల స్వర్ణ గ్రామ సచివాలయం దగ్గరకు ఉ 10.00 గ.లకు వచ్చి మీ భూమి యొక్క విస్తీర్ణాలు తెలుసుకొని ,ఈ గ్రౌండ్ వాలిడేషన్ లో పాల్గొని అందరూ సహకరించగలరని కోరుతున్నాము అని గ్రామ సచివాలయ సర్వేయర్ వేల్పుల హరినాథ్ రెడ్డి విలేకరుల కు తెలిపారు.

# ప్రభుత్వ అధికారులకు రక్త పోటు పరీక్షలు

డాక్టర్లు శివప్రసాద్ రెడ్డి, ఓబులేసు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 22 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా చాపాడు మండలంలోని చాపాడు, నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లోని ప్రభుత్వ అధికారులందరికీ రక్త పోటు పరీక్షలు ( బి.పి) జరిపినట్లు డాక్టర్లు శివప్రసాద్ రెడ్డి, ఓబులేసు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు శివప్రసాద్ రెడ్డి ,ఓబులేసు గార్లు మాట్లాడుతూ ప్రపంచ రక్త పోటు వారోత్సవాలను పురస్కరించుకొని పరీక్షలు చాపాడు మండల కేంద్రంలో ఉన్న ఈ ప్రభుత్వ అధికారులందరికీ" బిపి " పరీక్షలు చేశారని వారు తెలిపారు. అధిక ఒత్తిడి వలన, జీవన శైలిలో కలిగే ఆరోగ్య సమస్యల గురించి డాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగులకు వివరించారు. యోగా, ధ్యానం, నడక, సాధన చేయడం వల్ల రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చని వారు తెలిపారు. ధూమపానం, మద్యపానం, గుట్కాలు, గురించి వాటి అనర్థాల గురించి తెలియజేశారు. మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో , మండల అభివృద్ధి కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ లో అధికారులకు రక్త పోటు పరీక్షలు నిర్వహించి పలితాలు తెలియజేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సీనియర్ అసిస్టెంట్ సి హెచ్ కే.బాబు,సూపర్ వైజర్స్ బాబు రెడ్డి, లక్ష్మీదేవి, ఎ ఎన్ యం భవానీ ,హెల్త్ అసిస్టెంట్ అబ్దుల్ రెహమాన్ ఆశా కార్యకర్తలు వెంకటసుబ్బమ్మ, పెర్సీ ,కుళ్ళాయమ్మ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కిరణ్ కుమార్ మృతదేహానికి నివాళులు అర్పించిన అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి



**మే 22 అనంతపురం ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** అనంతపురం ఉమ్మడి జిల్లా, తాడిపత్రి నియోజకవర్గం, తాడిపత్రి మండల జనసేన అధ్యక్షులు కిరణ్ కుమార్ గారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కిరణ్ కుమార్ గారి పార్తివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి గారు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లీజ్ చెక్!..



**వి.ఆర్.పురం మే22(ప్రజాజ్యోతిప్రతినిధి)** ప్లీజ్ ఒక్కసారి వీరపాపనకుంట గ్రామంలో ఉన్న విద్యుత్ సరఫరా తీగలపై లుక్ వేయండి.చేతికి సేరువలో ఉన్నాయి. ప్రమాదం జరగకముందే సరిచేయాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, సోయం చిన్నబాబు,కారం సుందరయ్య, విజ్ఞప్తి చేస్తున్నారు. స్తంభాలు సరిచేయండి. ప్రమాదాన్ని నివారిం చండి.ఎక్కడో కాదు పోలవరం జిల్లా,చింతూరు. డివిజన్, వరరామ చంద్రాపురం, పరిధిలోని వీరపా పనకుంట గ్రామంలో,ప్లీజ్ చెక్...

# మహిళల రక్షణే లక్ష్యం

ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి



**మే 22 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం వేపరాల గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. మహిళల రక్షణ, చట్టపరమైన హక్కులు, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ మహిళలకు వివరిం చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహిళలకు భరోసా కల్పిస్తూ, అనుమా నాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మహిళలపై వేధింపులు, సైబర్ నేరాలు, గృహ హింస వంటి అంశాలపై అవగాహన కల్పించి, ప్రభుత్వ హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు..

# వేమూరులో పీజీఆర్ఎస్‌కు విశేష స్పందన

**ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**

**అర్జీలు రిపీట్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలి, జేసీ భావన వశిష్ట**



**వేమూరు మే 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రజల సమస్యలపై అధికారులు చిత్తశుద్ధితో స్పందించి అర్జీలను త్వరగా పరిష్కరించాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు అన్నారు. శుక్రవారం వేమూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, ఆర్డీఓ బి. శ్రీదేవి, డీపీవో ఎల్. ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు. అర్జీలు పరిష్కారం కాకపోయినా పూర్తయ్యాయని చూపించడం సరైన విధానం కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ అర్జీలు మళ్లీ రిపీట్ కాకుండా శాశ్వత పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. జనగణ సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఎంపీడీవోలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం





**ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిలి**

**హోళగుంద/ఆలూరు, మే 22, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించిన వైకుంఠం జ్యోతి, వాటిని సునిశితంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక, వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజా పక్షాన పోరాడుతుందని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా కల్పించారు. మరింత మెరుగైన, అభివృద్ధి పథంలో దూసుకుపోయే ఆలూరు నియోజకవర్గం కోసం మనమందరం కలిసికట్టుగా అడుగులు వేద్దాం అని టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కె.వి.కె బనవాసి లో ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణపై శిక్షణ

**– డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి**




**ఎమ్మిగనూరు మే 22(ప్రజా జ్యోతి):** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు నిర్వహిస్తున్న పంటల వైవిధ్యీకరణ పైలట్ ప్రాజెక్టులో భాగంగా "పంటల వైవిధ్యీకరణపై వ్యవసాయ విస్తరణ అధికారుల సామర్థ్యాభివృద్ధి" అనే అంశంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నేడు కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వ్యవసాయ శాఖకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఉద్యాన విస్తరణ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవీకే బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా 2026 సంవత్సరంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు, నీటి కొరత వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశముందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని సూచించారు.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు ప్రధాన శాస్త్రవేత్త డా. బి. సహదేవ రెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితుల్లో పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు వంటి పంటలు రైతులకు మంచి ప్రత్యామ్నాయాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నేల ఆరోగ్య పరిరక్షణ, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే పద్ధతులను రైతులకు చేరవేయాలని సూచించారు. ఏఆర్ఎస్ విజయనగరం, ప్రధాన శాస్త్రవేత్త డా. కె. తేజేశ్వరరావు మాట్లా డుతూ, పంటల వైవిధ్య కరణతో పాటు నీటి సంర క్షణ పద్ధతులు, తక్కువ వ్యవధి పంటల సాగు, వర్షాధార వ్యవసాయ సాంకేతికతలపై అధికా రులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మా ర్పులను ఎదుర్కో నేం దుకు శాస్త్రీయ పద్ధతులను రైతులు అవలంబించాల్సిన అవ సరం ఉందన్నారు. ఎమ్మిగనూరు ఏ.డి.ఏ. మహమ్మద్ ఖాద్రి మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ శాస్త్రీయ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు. కర్నూలు డీడీఏ శ్రీ కె. బాలాజీ నాయక్ మాట్లాడుతూ, వ్యవసాయ అధికారులు రైతులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలు అందిస్తూ, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావాలు, పంటల వైవిధ్యీకరణ, నీటి నిర్వహణ, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక తదితర అంశాలపై శాస్త్రవేత్తలు సాంకేతిక అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎ. వో శివశంకర్, కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## తాళ్లపూడిలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

**పారిశుధ్యానికి నోచుకోని ఎస్సీ ఏరియా**

**తాళ్లపూడి, మే 22,ప్రజాజ్యోతి న్యూస్** మండల కేంద్రమైనతాళ్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలో పలు డ్రైనేజీలు శుభ్రం లేక పరిసర ప్రాంతం అంతా దుర్గంధం వెదజల్లడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు గతంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామంలోని వీధులను శుభ్రం చేసి మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు డ్రైనేజీలను శుభ్రపరిచేవారు అలాంటిది ఈ మధ్యకాలంలో డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకునే నాథుడేలేడని ముఖ్యంగా ఎస్సీ ఏరియాలో అయితే అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు డ్రైనేజీ వ్యవస్థ కుంటుపడిందని డ్రైనేజీలలో చెత్తను ఎవరి ఇంటి ముందు వారే శుభ్రం చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని చెత్త పేరుకుపోయి కుళ్ళి దుర్వాసనరావడమే కాకుండా అదొక రకమైన తోక పురుగులు డ్రైనేజీల పైకి ఎగబాకి ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని వాటి వలన చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ఎటువంటి అనారోగ్యాలకు గురవుతారో అని భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉన్నతాధికారులు ప్రజల ఆరోగ్య విషయంలో దృష్టి శారించి ప్రజలు రోగాల బారిన పడకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరుతున్నారు



# టిడిపి జోనల్ కోఆర్డినేటర్ ని కలిసిన బిర్రు గుర్రప్ప



**జమ్మలమడుగు టౌన్ ప్రజా జ్యోతి న్యూస్** తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన పెళ్లకూరు శ్రీనివాస్ రెడ్డి నియామకం అనంతరం తొలిసారిగా జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలానికి విచ్చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# తహసీల్దార్ లక్ష్మీనారాయణ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఆర్డీఓ చంద్రమోహన్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 22 (ప్రజా జ్యోతి)** గురువారం నాడు అకాల మరణం చెందిన తహసీల్దార్ లక్ష్మీనారాయణ భౌతికకాయాన్ని బద్వేల్ ఆర్డీఓ ఏ. చంద్రమోహన్ సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వడదెబ్బ బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా డి సుప్రజ.**



**పాలకొల్లు /పోడూరు. ప్రజాజ్యోతి మే 22.** తీవ్రమైన ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు వడదెబ్బ బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోడూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డి సుప్రజ సూచించారు. పోడూరులోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవద్ద శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో డాక్టర్ సుప్రజ మాట్లాడుతూ ప్రజలు వడదెబ్బ బారినపడకుండా తీసుకోవలిసిన జాగ్రతల పట్ల ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తీవ్రమైన ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా మధ్యాహ్నం 12 గం లు నుండి 3 గం లు మధ్య ఎండలో బయటకు రాకుండా ఉండాలని, చెప్పులు లేకుండా బయటికి వెళ్లకూడదని అన్నారు. శారీరక శ్రమ చేసే కూలీలు మధ్యాహ్నం కార్యకలాపాల కు దూరంగా ఉండాలన్నారు. వంట చేసే ప్రాంతం తగినంత గాలి వెలుతురు ఉండే విధం గా కిటికీలు తెరవాలని తెలిపారు నిల్వ ఆహారాన్ని భుజించకూడదని తెలిపారు. పుష్కలం గా నీరు త్రాగాలని శరీరాన్ని చల్లబర్చుడానికి ఫ్యాన్, తడిబట్టలు ఉపయోగించాలని సన్నని వదులుగా లేత రంగు లో ఉండే కాటన్ వస్త్రాలు ధరించడం మంచిదని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ అర్ యస్ పాకెట్ లు అందుబాటు లో ఉంటాయన్నారు. ఈ జాగ్రత్తలను ప్రజలకు ఆరోగ్య సిబ్బంది వివరించాలన్నారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె ఎస్ రమేష్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి జె సత్యనారాయణ, ఆరోగ్య పర్యవేక్షకులు సి హెచ్ పద్మా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి!..

**విద్యుత్ ను ఆదాచేద్దాం!..భవిష్యత్ ను కాపాడుద్దాం!..**



**వి.ఆర్.పురం,మే22(ప్రజాజ్యోతి ప్రతినిధి)** విద్యుత్, వినియోగదారుల కు,విద్యుత్ శాఖ, పలుసూచనలు చేస్తున్నారు. భారీ ఉష్ణోగ్రతలు కారణంగా!విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగింది.అవసరంలేని విద్యుత్ వినియోగం తగ్గించాలని, సూచిస్తున్నారు.సిబ్బంది నిరంతరం సేవలను గుర్తించిసహాకరిద్దాం. విద్యుత్ అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో ఓపికగా సహాకరిద్దాం.ట్రాన్స్ఫార్మర్స్ పై బాగా వత్తిడిఏర్పడి కాలిపోవడం జరుగుతుంది. విద్యుత్ ఆదాచేద్దాం. భవిష్యత్ కాపాడుదాం

# ఎండాకాలంలో త్రాగునీటి సమస్య రాకుండా సెక్రటరీ బసవలింగేశ్వరరావు ముందస్తు చర్యలు











**గ్రామస్తులు హర్షం..!!**

**జి.కొండూరు :(మే 22,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలో అనేక గ్రామాల్లో ఎండాకాలం వచ్చిందంటే త్రాగునీటి సమస్యలతో గ్రామస్తులు త్రాగునీటి కోసం అలమటిస్తూ ఉంటారు. గతంలో మండల కేంద్రమైన జి.కొండూరులో కూడా ఎండాకాలంలో త్రాగునీటి సమస్య ఉండేది. కానీ ఈ సంవత్సరం త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉండటానికి గ్రామపంచాయతీ సెక్రటరీ ముందస్తు చర్యలు, తగు జాగ్రత్తలు తీసుకోవడంతో గ్రామంలో ప్రతి వీధికి, ప్రతి ఇంటికి త్రాగునీరు సమృద్ధిగా అందుతుందని పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రతి వీధికి త్రాగునీరు అందించాలనే దృఢసంకల్పంతో సెక్రటరీ బసవలింగేశ్వరరావు పైప్‌లైన్లు ఎక్కడైనా లీక్ అయి వృథాగా నీరు పోతున్నా వెంటనే స్పందించి పైపులను మరమ్మతులు చేయించి నీరు సక్రమంగా సరఫరా అయ్యేవిధంగా అడుగులు వేయడంతో పాటు - ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్ళల్లో మోటార్లు పెట్టి నీటిని వృథా చేస్తున్న నివాసాల్లో వెంటనే మోటార్లను తొలగించి, అందరికీ నీరు అందించాలనే పట్టుదలతో గ్రామ సెక్రటరీ పనిచేస్తుండడం శుభపరిణామమని అలాగే వాటర్ ట్యాంక్‌ని ఎప్పటికప్పుడు క్లీన్ చేయిస్తూ పరిశుభ్రమైన త్రాగునీటిని అందిస్తుండడంతో గ్రామ నివాసితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గ్రామపంచాయతీ సెక్రటరీ బసవలింగేశ్వరరావు ప్రతి బుధవారం 'స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంట పెరిగిన చెట్లను, చెత్తా, చెదరాలను తొలిగిస్తూ రహదారులను శుభ్రపరుస్తుండటంతో వీధులు శుభ్రపడ్తున్నాయని గ్రామస్తులు బహిరంగానే చెబుతుండటం విశేషం..!! ఏది ఎమైనా బాధ్యతగా,సక్రమంగా పని చేసే ఏ అధికారి నైనా గ్రామా ప్రజలు అందరిస్తారనేది నిజం...!!

# పిక్నిక్ స్పాట్‌లో 'స్వచ్ఛ' భారత్



**--మోతుగూడెం పర్యాటక ప్రాంతంలో ప్లాస్టిక్, వ్యర్థాల తొలగింపు.**

**--పర్యాటక ప్రాంతాన్ని స్థానిక యువతతో కలిసి శుభ్రపరిచిన సీఆర్‌పీఎఫ్.**

**--పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ఎల్. చరణ్ తేజ్ కుమార్ రెడ్డి.**

**మోతిగూడెం ప్రజాజ్యోతి మే 22 :** ప్రకృతి పరిరక్షణ, పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మోతుగూడెం పిక్నిక్ స్పాట్‌లో శుక్రవారం విస్తృత స్థాయి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. సిఆర్‌పిఎఫ్ 42వ బెటాలియన్ ఆధ్వర్యంలో స్థానిక యువతతో కలిసి ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యాటకులు విచ్చలవిడిగా పారేయడంతో పర్యాటక ప్రాంతంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు, ఇతర చెత్తాచెదారాన్ని సిబ్బంది, యువత శ్రమదానంతో పూర్తిగా తొలగించారు. అందరూ కలిసికట్టుగా శ్రమించి పిక్నిక్ ప్రదేశాన్ని శుభ్రపరచడంతో ఆ ప్రాంతం మళ్లీ పూర్వపు సహజ సౌందర్యంతో అలరారుతోంది."పర్యాటకులు, స్థానిక ప్రజలు పిక్నిక్ ప్రాంతాల్లో చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. మోతుగూడెం పచ్చటి ప్రకృతి అందాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి." ఎల్. చరణ్ తేజ్ కుమార్ రెడ్డి, సిఆర్‌పిఎఫ్ 42 బిఎన్ అసిస్టెంట్ కమాండెంట్ ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఏపీ జెన్‌కో, అటవీ శాఖ, ఏపీ పోలీస్, పంచాయతీ రాజ్ విభాగాల అధికారులు, సిబ్బందితో పాటు మీడియా ప్రతినిధులకు అసిస్టెంట్ కమాండెంట్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రకృతి పరిరక్షణకై సిఆర్‌పిఎఫ్ సిబ్బంది, స్థానిక యువత తీసుకున్న ఈ చొరవను పర్యాటకులు, స్థానికులు ప్రశంసించారు.

# రైతుల సమక్షంలోనే భూ రీ-సర్వే



**అడుగడుగునా పరిశీలించిన రాష్ట్ర డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్**

**బాపట్ల మే 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భూ రికార్డుల ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే ప్రక్రియ గ్రామాల్లో వేగంగా కొనసాగుతోంది. శుక్రవారం రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ కారంచేడు, ఇంకొల్లు గ్రామాలతో పాటు బాపట్ల మండలం చెరువు గ్రామంలో జరుగుతున్న గ్రౌండ్ ట్రూతింగ్, ఈ-కేవైసీ, విలేజ్ సర్వేయర్ లాగిన్ పనులను స్వయంగా పరిశీలించారు.క్షేత్రస్థాయిలో రైతుల మధ్యకు వెళ్లిన డైరెక్టర్, సర్వే బృందాలు ఎలా పని చేస్తున్నాయో పరిశీలిస్తూ అక్కడికక్కడే పలు సూచనలు చేశారు. రైతుల భూములను వారి సమక్షంలోనే కొలిచిస్తూ డేటా నమోదు ప్రక్రియను పరిశీలించారు. దీంతో రీ-సర్వే పారదర్శకంగా జరుగుతోందని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే రీ-సర్వే ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి భూయజమానికి స్పష్టమైన హక్కులు కల్పించేందుకు రెవెన్యూ, సర్వే శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో జరిగే సర్వే ప్రక్రియపై రైతులు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు.క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, భూ వివాదాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ లవన్న, మల్టీ జోన్-2 ఆర్జేడీ వెంకటేశ్వరరావు, జిల్లా సర్వే సహాయ సంచాలకులు శేషగిరిరావు, జిల్లా సర్వే ఇన్‌స్పెక్టర్ అల్తాఫ్, తహశీల్దార్లు నాగరాజు, శ్రీనివాస్, మండల రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు దోమతెరలే 'రక్షణ' కవచం

**--తొలి విడతగా 1,196 దోమతెరల పంపిణీ.**

**--గిరిజనులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి ఎంపీటీసీ కరకా వెంకటరమణ.**

**--మలేరియా, డెంగ్యూ రహిత గ్రామాలుగా మార్చడమే ధ్యేయం.**

**--వైద్యాధికారి డాక్టర్ ఈక్షిత్.**



**మోతిగూడెం ప్రజాజ్యోతి మే 22 :** పోలవరం జిల్లా, బొడ్డగండి గ్రామ పంచాయతీ పరిధిలోని గంగవాడ గ్రామంలో దోమతెరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మంగంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారి డాక్టర్ ఈక్షిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామస్థులకు దోమతెరలను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. 'నేషనల్ వెక్టార్ బోర్న్ డిసీస్ కంట్రోల్ ప్రోగ్రామ్ ' ఆధ్వర్యంలో ఈ లాంగ్ లాస్టింగ్ ఇన్సెక్టిసిడల్ నెట్స్ దోమతెరలను అందజేస్తున్నట్లు తెలిపారు. మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. ప్రభుత్వం నుంచి మొదటి విడతగా 1,196 దోమతెరలు మంజూరయ్యాయని, రానున్న రోజుల్లో విడతల వారీగా మండలంలోని అన్ని గ్రామాలకు వీటిని పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి ఎంపీటీసీ కరకా వెంకటరమణ గిరిజన ప్రాంత ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ దోమతెరలను ప్రతి కుటుంబం తప్పనిసరిగా వినియోగించుకోవాలి. సీజనల్ వ్యాధుల నివారణకు ఇవి ఎంతో దోహదపడతాయి. కేవలం దోమతెరలు వాడడమే కాకుండా, ప్రజలంతా తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలి."ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఎస్ బేబీ కళ్యాణి, ఎంటీఎస్ కృష్ణారెడ్డి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది మరియు గంగవాడ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆస్తి తగాదాలతో మహిళ దారుణ హత్య





**హోళగుంద,మే 22, ప్రజా జ్యోతి న్యూస్ -** కుటుంబంలో తలెత్తిన ఆస్తి తగాదాలు ఒకరి ప్రాణాన్ని బలిగొన్నాయి. ఆస్తి వివాదాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన పినతల్లిని నరికి చంపిన దారుణ ఘటన హోళగుంద మండలం సులువాయి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సులువాయి గ్రామానికి చెందిన హరిజన గాదిలింగకు ఇద్దరు భార్యలు ఉన్నారు.గత కొంతకాలంగా మొదటి భార్య కుటుంబానికి, గాదిలింగ మరియు అతని రెండో భార్యకు మధ్య ఆస్తి విషయమై తీవ్రమైన తగాదాలు ఉన్నాయి.ఈ క్రమంలో,మే 21 గురువారం రాత్రి గాదిలింగ రెండో భార్య అయిన హరిజన యల్లమ్మ ఇంటి బయట నిద్రిస్తుండగా... మొదటి భార్య కుమారుడు షేకన్న హరిజన యల్లమ్మపై కత్తితో దాడి చేసి దారుణంగా నరికి చంపాడు.మృతురాలు యల్లమ్మ కుమార్తె గుండమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆస్పరి సి.ఐ, ఆలూరు సర్కిల్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస నాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హోళగుందలో వర్షం

**గురువారం అర్ధరాత్రి ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షం**

**మండల కేంద్రంలో 40.2 మి.మీ వర్షపాతం నమోదు**

**హోళగుంద, మే 22, ప్రజా జ్యోతి న్యూస్ -** హోళగుంద మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. అర్ధరాత్రి వేళ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులలతో కూడిన భారీ వర్షం కురిసింది. దాదాపు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన ఈవానకు స్థానిక ప్రజలు ఒక్కసారిగా బెంబేలెత్తారు. మండల కేంద్రంలో గురువారం రాత్రి అత్యధికంగా 40.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు ధృవీకరించారు.గత కొన్ని రోజులుగా పగలంతా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న మండల ప్రజలకు ఈ వర్షం ఎంతగానో ఉపశమనాన్ని ఇచ్చింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా, ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో.. సరైన సమయానికి వర్షం పడటంపై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.ఈ వర్షం పంట పొలాల్లో దుక్కులు దున్నుకోవడానికి (తొలకరి పనులకు) ఎంతో అనువుగా ఉంటుందని రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**చెరువును తలపిస్తున్న తేరుబజార్**

మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు సరిగ్గా లేకపోవడంతో వర్షపు నీరంతా రోడ్లపైకి చేరింది. ముఖ్యంగా స్థానిక తేరు బజారు ప్రాంతం వర్షపు నీటితో నిండిపోయి ఒక చిన్న చెరువును తలపిస్తోంది.నీరు బయటకు పోయే మార్గం సరిగాలేక అక్కడే నిలిచిపోవడంతో స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తెరుబజార్ తో పాటు గ్రామంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు విజృంభించి, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి.. పలుచోట్ల నిలిచిన వర్షపు నీటిని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అలాగే దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం,ఫాగింగ్ చేయడం వంటి తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సవరసిద్ధ మనుగులో భూ ఆక్రమణ.



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం సవర సిద్ధమనుగు పంచాయతీలో ఆదివాసీలు భూ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, సుమారు 50 సంవత్సరాల క్రితం గ్రామంలో కలరా, డయేరియా వ్యాధులు వ్యాపించడంతో వారు తమ పాత నివాసాలను విడిచిపెట్టి, సమీప ప్రాంతాల్లో కొత్తగా నివాస గృహాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ తర్వాత వారు పాత గ్రామ స్థలాలను చదును చేసి పోడు పంటలు, కొండ పంటలు సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు ఆ భూములు తమవేనంటూ ఆదివాసీలపై ఒత్తిడి తెస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సాగు చేస్తున్న పంటలను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తూ దౌర్జన్యాలకు దిగుతున్నారని వారు వాపోతున్నారు. ఈ సమస్యపై ఆదివాసి సంఘం రాష్ట్ర కార్యదర్శి వాబ యోగిని ఆశ్రయించిన గ్రామస్తులు తమ ఆవేదనను వెల్లడించారు. అనంతరం వాబ యోగి గ్రామాన్ని సందర్శించి బాధితులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు 40 ఎకరాల భూమిని కొందరు దుండగులు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలని, ప్రభుత్వం మంజూరు చేసిన భూమి పాస్‌పుస్తకాలను పరిగణనలోకి తీసుకుని భూ హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే సమస్య పరిష్కారంలో ఆలస్యం జరిగితే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తక్షణ చర్యలు తీసుకుని సవర సిద్ధమడుగు గ్రామ ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు.

# నాగవంశ కళ్యాణ మండప నిర్మాణానికి శ్రీకారం

- వచ్చే నెలలో పనులు ప్రారంభించేందుకు చర్యలు
- సుమారు 476 గజాల విస్తీర్ణంలో భవన నిర్మాణం
- స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- నాగవంశం సామాజిక వర్గానికి శాశ్వత గుర్తింపు లభించేలా భవన నిర్మాణం
- ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా సౌకర్యవంతమైన నిర్మాణం చేపడతాం
- సామాజిక వర్గ అభివృద్ధికి నిరంతరాయం కృషి చేస్తా : రమణారావు








**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ నగరంలోని ఏ.వి.ఎస్ రోడ్డు , డాక్టర్స్ కాలనీ లో ఉన్న స్థలంలో నాగవంశ కళ్యాణ మండపం నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతంగా పుంజుకున్నాయి. నాగవంశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక నాగవంశ కళ్యాణ మండపం నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు స్థల పరిశీలన చేశారు. సుమారు 476 గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని పరిశీలించిన అనంతరం , అక్కడి పరిస్థితులను అధ్యయనం చేశారు. భవిష్యత్ లో నిర్మించబోయే కళ్యాణ మండపానికి అనుగుణంగా అవసరమైన కొలతలను వేయించి , ప్రాథమిక ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ నాగవంశం సామాజిక వర్గానికి ఒక శాశ్వత గుర్తింపుగా నిలిచేలా ఈ కళ్యాణ మండపాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న స్థలంలో విజయవాడ ఏ.వి.ఎస్ రోడ్డు లో కళ్యాణ మండపం భవన నిర్మాణ పనులను వచ్చే నెలలోనే ప్రారంభించేలా చర్యలు చేపడతామన్నారు. ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అన్ని వసతులతో కూడిన సౌకర్యవంతమైన నిర్మాణాన్ని త్వరగతిన పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని దీనికి నాగవంశ సంక్షేమ సంఘం సభ్యులు ,కుల పెద్దలు సహకరించాలని కోరారు. ఈ నిర్మాణంతో సామాజిక కార్యక్రమాలు , వివాహ వేడుకలు ,సమావేశాలు నిర్వహిం చేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. నాగవంశం జాతి అభివృద్ధికి నిరాటంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు, కాళ్ళ. రమణ(భరత్), ఎరుబోతు. కనక రావు,కండుభూక్త రామారావు, బెవర రాము, కాళ్ళ ఈశ్వర్ రావు, మొకర శ్రీనివాస్,బోని రమణ, వేంపటపు దుర్గ ప్రసాద్, వై రామారావు, నక్క రామినాయుడు, డొంక రాజారావు, పందిరి రాము, బెవర ఆనంద్, మద్దిలా సాయి, స్థానిక నాగవంశం కుల పెద్దలు, సంఘ ప్రతినిధులు,పాల్గొన్నారు.

# అందరికీ అవసరమైన ఏకైక వంతెన!..

కాంక్రీట్ పనులు పరిశీలన!..జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి!..

వాణిజ్యవిభాగం నియోజకవర్గ ఇంచార్జీ,బీరక సూర్య ప్రకాష్ రావు!..





**వి.ఆర్.పురం,మే22(ప్రజాజ్యోతి ప్రతినిధి)అన్నవరం"వంతెన"** అందరికీ అవసరమైన ఏకైక రహాదారిపైఉన్న"వంతెన" కూలిపోవడంతో గత కొంతకాలంగా 40 గ్రామాల,రెండు మండలాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇది అందరికీ తెలిసిందే.కూటమి ప్రభుత్వచొరవ కొత్త "వంతెన"నిర్మాణంచేపట్టారని తెలుగుదేశంపార్టీ నాయకులు, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,వాణిజ్య విభాగం నియోజకవర్గ ఇంచార్జీ బీరక సూర్య ప్రకాష్ రావు,తెలిపారు. శుక్రవారం అన్నవరం "వంతెన" కాంక్రీట్ పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం చేయాలని సూచించారు. గతంలోజరిగిన తప్పులుజరగకుండా పతిష్టంగా నిర్మాణం చేయాలనికోరారు. ఈ వంతెన నిర్మాణంతో సౌకర్యాలు మెరుగుపడతాయని చెప్పారు.ప్రతీ విషయంలో ఇంజనీరింగ్ అధికారులు శ్రద్ధపెట్టి "వంతెన"పూర్తిచేసేందుకు కృషి చేయాలని సూచించారు.

# స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకై చర్యలు

తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు

పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్



**హోళగుంద, మే 22, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా పంచాయతీ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ మేరకు పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ తాగునీటి సరఫరా,క్లోరినేషన్ ప్రక్రియలను గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గ్రామాల్లోని ఫిల్టర్ బెడ్ల వద్ద పరిశుభ్రతను పాటించాలని, వారానికి రెండు సార్లు తప్పనిసరిగా క్లోరినేషన్ ప్రక్రియను నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి కట్టుబడి ఉన్నామని, ఇందులో ప్రజలు కూడా భాగస్వాములై అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా తాగునీటి సరఫరాలో సమస్య ఉంటే వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం 3 ఇంజినీరింగ్ అసిస్టెంట్ చాణక్య,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల,అబ్బాయిని పలకరించిన మురళిరాజు



**కాకినాడ జిల్లా మే 22 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల,అబ్బాయి ఇటీవల కాలంలో కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో ఆరోగ్యం బోలేని కారణంగా జాయిన్ అవ్వడం జరిగింది వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని అబ్బాయికి ధైర్యం చెప్పిన మెరుగైన వైద్యం అందచేయాలని డాక్టర్స్ ను సూచించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఁ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఁ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ ,ప్రత్తిపాడు ఎంపీటీసీ సేంద్రిపు భాస్కర్ రావు ,బెంతుకుర్తి సుశీల,అబ్బాయి కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



- వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగకరం
- పొందూరు బస్టాండ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక నాయకులు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దృష్టిలో పెట్టుకుని పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మాజీ ఎంపీటీసీ పూంద్రూ లక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పి సంతోష్ కుమార్ , ఏడి.సి.టి.ఎస్ ఆర్ రాజు , జెన్కో రిటైర్డ్ డైరెక్టర్ బాషా ఆనంద మోహన్ ,మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న వేసవిలో ప్రయాణం చేసే ప్రయాణికులకు , బాటసారులకు , స్థానికులకు దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు బస్టాండు కి వస్తుంటారని వారందరికి ఈ చలివేంద్రం ఊరటని ఇస్తుందన్నారు. ఉష్ణోగ్రతలు అధికం అవుతున్న నేపథ్యంలో త్రాగునీరు ప్రతీ ఒక్కరికి అత్యవసరమని ,ప్రతీ ఒక్కరూ చలివేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం



**హొళగుంద, మే 22, ప్రజా జ్యోతి న్యూస్:–** రైతులకు సకాలంలో ఎరువులు అందించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని రైతు సంఘం మండల అధ్యక్షుడు సింధువాళం కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండడంతో పాటు బోరు బావులక్రింద పంటలు వేసుకున్న రైతులకు ఫర్టిలైజర్ డీలర్లు ఎరువులు ఇవ్వడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఎరువుల కోసం రైతులు ఫర్టిలైజర్ దుకాణాల చుట్టు తిరుగుతున్నప్పటికీ, ఒక బస్తా ఎరువు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఎరువుల దుకాణాలలో ఎరువులు తగిన నిల్వలు ఉన్నప్పటికీ డీలర్లు రైతులకు ఎరువుల అందించకపోవడంలో అంతర్యం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో ఎరువుల ధరలు పెరుగుతాయని సమాచారంతోనే రైతులకు అమ్మడం లేదని ఆరోపించారు. వెంటనే రైతులకు ఎరువుల అమ్మకాలు చేపట్టాలని లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు ఈరన్న, సాయిబెష్, అంజి,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి





సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు

**లక్కిరెడ్డిపల్లి మే 22 ప్రజా జ్యోతి** మండలం కస్తూరాజుగారిపల్లి గ్రామ పరిధిలో శుక్రవారం నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనుల్లో కూలీలతో కలిసి పనిచేసిన సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, సరైన సౌకర్యాల లేమి, వేతనాల ఆలస్యం, పని దినాల కొరత వంటి సమస్యలను ఆయన శ్రద్ధగా విన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపరచకుండా యథాతథంగా అమలు చేయాలని, గ్రామీణ పేదలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పనిస్థలాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని అధికారులను కోరారు. కూలీల కష్టాలు తెలుసుకోవడమే కాకుండా వారి హక్కుల సాధన కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని సిద్దిగాళ్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు, కార్యకర్తలు మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఉమ్మడి భూమిలో ఉన్న పెద్దల సమాధులు, పాత ఇంటి అవశేషాలు, పలవృక్షాలు, బావి, నీటి తొట్టెలను జేసీబీలతో ధ్వంసం చేయడం దారుణం

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**సీపీఐ డిమాండ్**

**మదనపల్లె మే 22 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం, బి.కొత్తకోట గ్రామ పరిధిలో ఉమ్మడి హక్కులతో ఉన్న భూమిలో పెద్దల నాలుగు సమాధులు, పాత ఇంటి గోడలు/మిద్దె, పలవృక్షాలు, బావి, నీటి తొట్టెలను జేసీబీలతో ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన, చట్టవిరుద్ధమైన చర్య అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మదనపల్లి సబ్ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణప్ప 1967 సంవత్సరంలో తిపిరి రామప్ప నుంచి రెడ్డివారి వెంకట్రాయప్ప కుమారులు నలుగురు ఉమ్మడిగా ఉన్న భూమిలో కేవలం 1/6 వంతు భూమిని మాత్రమే కొనుగోలు చేసినప్పటికీ, మొత్తం ఉమ్మడి భూమిపై తమకే పూర్తి హక్కు ఉన్నట్టుగా వ్యవహరిస్తూ, ఇతర భాగస్వాముల హక్కులను కాలరాస్తూ అక్రమంగా పెద్దల సమాధులు, పాత ఇంటి గుర్తులు, వృక్షాలు, నీటి వనరులను ధ్వంసం చేయడం అమానుషమని మండిపడ్డారు. పెద్దల సమాధులు అంటే కేవలం మట్టి కట్టలు కావు, అవి కుటుంబాల చరిత్ర, భావోద్వేగాలు, పూర్వీకుల జ్ఞాపకాలు. వాటిని జేసీబీలతో కూల్చివేయడం ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా, గ్రామీణ సంప్రదాయాలపై దాడి చేసినట్టేనని అన్నారు. ఉమ్మడి భూమిలో హద్దులు నిర్ణయించకుండా, ఇతర భాగస్వాముల అనుమతి లేకుండా



ఏకపక్షంగా వ్యవహరించడం చట్టపరంగా కూడా తీవ్రమైన ఉల్లంఘన అని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, జేసీబీలతో ధ్వంసానికి పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భూమిలో మరింత అక్రమ జోక్యాలు జరగకుండా రెవెన్యూ మరియు పోలీసు శాఖల ద్వారా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఉమ్మడి భూములపై జరుగుతున్న అక్రమ ఆక్రమణలు, బలవంతపు ధ్వంసాలు, పేద ప్రజల వారసత్వ హక్కులపై దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాదిత కుటుంబ సభ్యులు తిపిరి శంకరప్ప, భార్య పార్వతమ్మ, బుజ్జి, చలపతి, రాము, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, గజపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# గాలి వాన బీభత్సానికి నేలరాలిన మామిడి





**లబోదిబోమంటున్నా రైతన్న**

**మామిడి రైతులను అన్ని విధాల ఆదుకోవాలి**

**మామిడి నేల రాలితే పరిహారం రాదన్న ఆర్టికల్చర్ ఆఫీసర్ గౌసియా**

**కంబదూరు, మే 22:(పజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలో రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. అమ్మకానికి సిద్ధంగా ఉన్న మామిడి పండ్లు నేలరాలిపోవడంతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది పాటు ఎంతో కష్టపడి, కంటికి రెప్పలా కాపాడుకున్న మామిడి తోటలు ఒక్క రాత్రిలోనే ప్రకృతి ప్రకోపానికి గురికావడంతో రైతులు విలవిల్లాడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న మామిడి రైతులను ఎవరు పట్టించుకోవడంలేదని

గాలివాన బీభత్సానికి మామిడి నేల రాలడంతో సంబంధిత ఆర్టికల్ ఆఫీసర్ గౌసియా,ను ఫోన్ ద్వారా రైతులు తమ గోడను వెళ్ళబుచుకుంటే మామిడి పండ్లు నెలరాలితే పరిహారం రాదని ఆమె రైతులకు సమాధానం ఇవ్వడం జరిగింది. పంట కోత దశకు చేరుకున్న సమయంలో భారీ వర్షాలు కురవడంతో చెట్లపై ఉన్న మామిడి కాయలు పెద్ద ఎత్తున నేలకూలిపోయాయి. ఇప్పటికే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేసిన పండ్లు కూడా దెబ్బతినడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతులకు ఈ నష్టం తీరని దెబ్బగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గూళ్యం గ్రామానికి చెందిన బ్యాల్ల సీనప్ప గోపాల్ అనే రైతులకు సంబంధించిన ఐదు ఎకరాలలో మామిడి కాయలు రావడంతో ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా మామిడి రైతన్నలు తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కొన్ని గ్రామాలలో కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న హెచ్ ఓ లో ఉన్నప్పటికీ ఇంచార్జ్ గా ఉన్న ఆంజనేయులు ఫోన్ ద్వారా సంప్రదించిన కనీసం ఉలుకు పలుకు లేదని రైతులు వాపోతున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి మామిడి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు పునర్వి భజనపై భగ్గుమన్న రెల్లివీధి 5 వార్డు ప్రజలు



**మాజీ కౌంసలర్ గుమ్మా నాగార్జున ఆధ్వర్యంలో కమీషనర్ టిటి రత్నకుమార్ కు వినతి**

**సాలూరు :** సాలూరు మున్సిపాల్టీ జరగబోవు కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా గతంలో ఉన్న 29 వార్డులను 32 వార్డులుగా పునర్వ్యభజన జరిగింది. ఈ మేరకు 5 వార్డు రెల్లివీధిని ఏక్కడో ఉన్న మక్కువ రోడ్డు టీడ్కోఇల్లను ఇంకా శివరాంపురం రోడ్డు అలాగే గుమడాం ఉన్న రూట్ మేపలో కలడం రెల్లివీధి ప్రజలు ఆందోళ చెందుతున్నా రు. ఎందుకంటే వారికి ఏవిధంగా పనికిరాణి ఈ పునర్వ్యభజన వలన శుక్రవారం మూకుమ్మడిగా మాజీ 5 వార్డు కౌన్సిలర్,జనసేన నాయకులు గుమ్మా. నాగార్జున ఆధ్వర్యంలో సుమారు 350 మంది ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు మున్సిపల్ కార్యలయనికి వెల్లి పూర్వం లాగే 5 వార్డు ఉంచాలని కమీషనర్ టిటి రత్నకుమార్ కు టిపీఓ ఝాన్సీ కి ఫిర్యాదు పత్రం అందించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతు ఈ వార్డు విభజన వలన రెల్లివీధి ప్రజలు ఎంతో నష్టపోతారని అలాగే రిజర్వేషన్ కోల్పుతో ఓటఫ్ మెజార్టీ కూడ ఉండదని స్పష్టం చేశారు. ఇదేవిధంగా 4 వార్డు మాజీ కౌన్సిలర్ గొల్లపల్లి వరప్రసాద్ కమిషనర్ కు ఫిర్యాదు పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో 5 ఇంకా 5 పెద్దలు నిమ్మకాయల. విజయ్ కుమార్, వడ్డాది ప్రకాష్ రావు, నిమ్మకాయల శ్రీను, నానాజీ, జ్యోనేషు, సంజయ్, సాగర్, రోజా, యాకోబు, పువ్వులు, ఆంతోని తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణనలో వేగం పెంచండి



**బాపట్లలో జనగణన ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో గ్లోరియ**

**బాపట్ల మే 22 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** దేశవ్యాప్తంగా కొనసాగుతున్న జనగణనలో భాగంగా బాపట్ల పట్టణంలో జరుగుతున్న ఇండ్ల గణన ప్రక్రియ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని బాపట్ల ఆర్డీవో గ్లోరియ సూచించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆమె జనగణన పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి సిబ్బంది వివరాల సేకరణ ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకుని, నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొన్ని ఇళ్లకు తాళాలు వేసి ఉండటంపై స్పందించిన ఆర్డీవో, అలాంటి గృహాల విషయంలో ఇరుగుపొరుగు వారిని సంప్రదించి సంబంధిత యజమానులను సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ లోపు ప్రతి ఇంటి వివరాలు తప్పకుండా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. జనగణన అనేది ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనకు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని పేర్కొన్న ఆమె, ప్రజలు కూడా స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. పట్టణంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి సమాచారం నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ కమలాకర్, మున్సి పల్ సిబ్బంది, జనగణన ఎన్యూ మరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ గొల్లపల్లి బుజ్జిని మర్యాదపూర్వకంగా కలిసినజె అన్నవరం పిహెచ్సి డాక్టర్ జయరామ్



**కాకినాడ జిల్లా మే 22 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ డాక్టర్‌గా బత్తుల జయరామ్ ని ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా డాక్టర్ మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు,చిన్నారులు,వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. అలాగే మందుల కొరత లేకుండా చూసుకోవడం,ప్రతి రోజు ఓపీ సేవలు నిరంతరంగా కొనసాగించడం,అత్యవసర కేసులను తక్షణమే ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి సరైన రిఫరల్ సిస్టమ్ ద్వారా ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించడం అవసరమని పేర్కొన్నారు.

# వలస వెళ్లి తిరిగి విగతజీవిగా చిట్టీశ్యాంసుందర్.





ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం రౌతు లక్ష్మీపురం గ్రామానికి చెందిన చిట్టి శ్యాంసుందర్ హైదరాబాదులో వెల్డింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. జీవనోపాధి నిమిత్తం హైదరాబాదులో వెల్డర్‌గా పనిచేస్తున్న శ్యాంసుందర్ ఇటీవల ఓ భవనంపై రేకులు అమర్చే పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో ఎత్తైన ప్రదేశం నుంచి అకస్మాత్తుగా కిందపడిపోయాడు. ఈ ప్రమాదాన్ని గమనించిన సహచర కార్మికులు, స్థానికులు వెంటనే ఆయనను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషాద వార్త గ్రామానికి చేరడంతో రౌతు లక్ష్మీపురం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. కొడుకు రాక కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులకు ఆయన మృతివార్త తీవ్ర వేదన కలిగించింది. అలాగే భర్త క్షేమంగా తిరిగి వస్తాడని ఆశగా ఎదురుచూస్తున్న భార్య కన్నీరుమున్నీరుగా విలపించింది. కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. శ్యాంసుందర్ మృతిపై గ్రామ ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.

# ఓపెన్ రీచ్ లలో ఇసుక తవ్వకాలు నిలిపివేత





**తాళ్లపూడి, మే22, ప్రజాజ్యోతి న్యూస్** ఎన్జీటీ ఆదేశాల మేరకు మే 21వ తేదీతో ఓపెన్ రీచ్ లలో ఇసుక తవ్వకాలకు గడుగు ముగియడంతో తాళ్లపూడి మండలం లో ఉన్న పలు ఓపెన్ రీచ్ లలో ఇసుక తవ్వకాలను నిలుపుదల చేసినట్లు జిల్లా మైన్స్ అధికారి ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఓపెన్ రీచ్ యాజమాన్యాలు నిల్వ పెట్టిన ఇసుకను మాత్రమే అమ్మకాలు జరపాలని అలా కాకుండా ఓపెన్ రీచ్ లో ఇసుక తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వచ్చే వర్షాకాలం లో గోదావరి హెచ్చుతగ్గులను బట్టి బోట్ మెన్ సొసైటీ ర్యాంపులు ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతాయని తెలియజేశారు.

# ఆమదాలవలసలో జగ్గు శాస్త్రుల పేటలో 33 /11 కేవీ విద్యుత్ కేంద్రానికి శంకుస్థాపన

- ప్రజలకు అంతరాయం లేని నిరంతర విద్యుత్ కోసం కొత్త విద్యుత్ కేంద్రం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి
- ప్రజల అవసరాల దృష్ట్యా ఆధునిక సదుపాయాలతో విద్యుత్ కేంద్రం నిర్మాణం
- ఈ నిర్మాణంతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుంది : ఎమ్మెల్యే కూన రవికుమార్
- మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయి
- విద్యుత్ రంగ అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి

ఆమదాలవలస ప్రాంగ అభివృద్ధికి ప్రతీ అంశంలో పూర్తి సహకారం అందిస్తా : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**ఆముదాలవలస నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు ఆమదాలవలస జగ్గు శాస్త్రుల పేటలో 33/11 కేవీ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి చర్యలు చేపట్టింది. శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా, పారిశ్రామిక అవసరాలు , గృహ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ఆధునిక సదుపాయాలతో ఈ విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ ఉపకేంద్రం నిర్మాణం పూర్తయిన తర్వాత పరిసర ప్రాంతాల్లో తరచూ ఎదురయ్యే లో వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు తగ్గి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అనంతరంకేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యుత్ రంగ అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు పరిశ్రమల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు. ఆముదాలవలస ప్రాంత అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నూతన 33/11 కేవీ విద్యుత్ కేంద్రం ద్వారా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలు, సమీప గ్రామాలకు స్థిరమైన , నిరంతర విద్యుత్ సరఫరా అందనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు

# సచివాలయం 1 వెనుక భాగాన ఉన్న వేప చెట్టును తొలగించండి






**కంబదూరు మే 22:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలో గత రాత్రి కురిసిన గాలి వానకు కంబదూరు 1 సచివాలయం వెనుక భాగాన వేప చెట్టు కొమ్ము విరిగి వెనుక భాగాన ఉన్న కాలనీవాసి ఐస్ క్రీమ్ కాజా, ఇంటి పై కప్పు పై రేకులపై పడి రేకులు విరిగి ఇంటి లోపలికి వర్షపు నీరు వచ్చాయని తెలిపారు. చిన్న కొమ్ము విరిగిపడటంతో ఏ ప్రమాదము జరగలేద నీ అదే సమయంలో పెద్ద కుమ్ము విరిగిపడి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని ఆ కాలనీవాసులు తెలిపారు. ఈ వేప చెట్టు వల్ల ఆ కాలనీలో కి వాహనాలు వెళ్లక ఇబ్బందులు పడుతున్నామనితెలిపారు. ఈ వేప చెట్టు వల్ల కాలనీవాసులకు ఇబ్బంది గా ఉందని వేప చెట్టు ను తొలగించాలని గతంలో పలుమార్లు ప్రజా ప్రతినిధుల దృష్టికి మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయింద నీ వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ వేప చెట్టును తొలగించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

# 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

పాకిస్థాన్, బంగ్లాదేశ్‌తో ఉన్న 6,000 కిలోమీటర్ల సరిహద్దును పటిష్టంగా మార్చడానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతాల జనాభా స్వరూపాన్ని మార్చే కుట్రలకు చెక్? పెట్టే విధంగా వచ్చే ఏడాదిలో 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టును ప్రారంభించనుంది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. దిల్లీలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) నిర్వహించిన వార్షిక రుస్తమ్జీ మెమోరియల్ సమావేశానికి హాజరయ్యారు. సరిహద్దు చొరబాట్లపై జీరో టాలరెన్స్ విధానాన్ని ప్రకటిస్తూ, ప్రతి అక్రమ వలసదారుడిని వెనక్కి పంపడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. "బీఎస్ఎఫ్ ఏర్పడిన 60వ సంవత్సరంలో మేము ఈ స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాం. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను అభేద్యంగా మారుస్తామని బీఎస్ఎఫ్ దళాలకు నేను హామీ ఇస్తున్నాను. వచ్చే ఏడాదిలోగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి 'బలమైన భద్రతా గ్రిడ్'ను ఏర్పాటు చేయాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. స్మార్ట్ సరిహద్దుకు సాంకేతికత, డ్రోన్లు, రాడార్లు, స్మార్ట్ కెమెరాలు సహాయపడతాయి. ఒక సమస్యను నియంత్రించడం భద్రత కాదు. దానిని మూలాల నుంచి నిర్మూలించడమే నిజమైన విధానం. బీఎస్ఎఫ్ ఇప్పుడు చొరబాటుకు వ్యతిరేకంగా అదే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి." దేశంలోకి చొరబడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారిని భారతదేశం వెలుపలికి పంపిస్తామని అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు.



చొరబాటు, పశువుల అక్రమ రవాణా మార్గాలను గుర్తించి, వాటిని అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులు, జిల్లా కలెక్టర్లు, గ్రామ అధికారులతో నేరుగా సమన్వయం చేసుకుంటూ తమ నిఘా వ్యవస్థను విస్తరించాలని బీఎస్ఎఫ్‌ను కోరారు. బంగాల్, అసోం, త్రిపుర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటే ఈ భద్రతా వ్యవస్థను సులభతరం చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో హోం మంత్రిత్వ శాఖ త్వరలో సమావేశం కానుందని వివరించారు. గతంలో ప్రకటించిన ఉన్నత స్థాయి జనాభా మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందని తెలిపారు. "ఎలాంటి ఆంక్షలు లేకుండా ఏళ్ల తరబడి కొనసాగుతున్న చొరబాట్లను అడ్డుకోవడానికి ఇప్పుడు సమయం ఆసన్నమైంది. నక్సల్ రహిత ఉద్యమాన్ని చేపట్టవద్దని చాలా మంది రిటైర్డ్? పోలీసు అధికారులు నాతో చెప్పారు. ప్రధానమంత్రితో కూడా ఇదే విషయాన్ని చెప్పారు. కానీ భారత ప్రభుత్వం తన నిర్ణయంపై దృఢంగా నిలిచింది. ఐదు దశాబ్దాల నాటి సమస్య ఇప్పుడు ముగింపు దశకు చేరుకుంది. భారతదేశం ఇప్పుడు నక్సల్ రహిత దేశంగా మారింది. ఇప్పుడు చొరబాట్లను ఎదుర్కోవడంలో దీక్షీ కూడా అదే సంకల్పంతో ముందుకు సాగాలి. ప్రధానమంత్రి 'హై పవర్ డెమోగ్రఫీ మిషన్'ను ప్రారంభించారు. దీనికి సంబంధించిన వివరాలు మరికొన్ని రోజుల్లో ప్రకటిస్తాం. ఈ పథకం ద్వారా గుర్తించిన కీలక ప్రదేశాలు దీక్షీ, సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి అందుబాటులోకి వస్తాయి." "బీఎస్ఎఫ్ ఏర్పడిన నాటి నుంచి యావత్ దేశానికి సంపూర్ణ భద్రతను కల్పిస్తూ, దేశాన్ని ఆందోళన రహితంగా మార్చింది. 1965లో కేవలం 25 బెటాలియన్లతో ప్రారంభమైన బీఎస్?ఎఫ్?, ఇప్పుడు 27 లక్షల మంది సిబ్బందితో బలమైన దళంగా ఎదిగింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సరిహద్దు రక్షక దళంగా అవతరించడం ఎంతో గర్వకారణం. దేశంలోని అత్యంత కష్టతరమైన, సున్నితమైన రెండు సరిహద్దులను కాపాడుతూ బీఎస్ఎఫ్ ఎన్నడూ వెనుకాడలేదు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా చివరకు శత్రువు ఓటమిని చవిచూశాడు. మీరు ఎప్పుడూ భారతదేశాన్ని తలవంచనివ్వలేదు. జాతీయ భద్రత అనే ఈ బృహత్ నిర్మాణం మీ అకుంఠిత ధైర్యం, వీరత్వం, అత్యున్నత త్యాగాలపైనే దృఢంగా నిలబడి ఉంది." అని బీఎస్?ఎఫ్?ను అమిత్ షా కొనియాడారు.

# బురవెల్లిలో పలు పరామర్శలలో పాల్గున్న మాజీ స్పీకర్ తమ్మినేని



**గార, ప్రజాజ్యోతి న్యూస్ :** గార మండలం బురవెల్లి లో పలు కుటుంబాలను, మాజీ స్పీకర్ ,వైసీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ,శ్రీకాకుళం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పరామర్శించారు. బురవెల్లి మాజీ సర్పంచ్ మల్ల చిన్న నారాయణ మూర్తి ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడ్డారు . ఆయన్ను అయన నివాసంలో పరామర్శించారు. అదేవి ధంగా బురవెల్లి గ్రామంలో మల్ల నర్సాయుడు ఆరోగ్యం బాగోలేదనీ తెలుసుకుని ఆయనను పరామర్శించారు. వీటితోపాటు దుబా సత్తిబాబు ,దుబా రాంబాబు మాతృ మూర్తి వరలక్ష్మి ఇటీవల మరణించారు. ఆ కుటుంబాన్ని పరా మర్శించి ,మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మార్పు పృథ్వి మల్ల చిన్న నారాయణమూర్తి (సర్పంచ్) మల్ల నరసింహమూర్తి (మాజీ సర్పంచ్) కొర్లాం సర్పంచ్ పీస శ్రీహరి, పూసలపాడు (సర్పంచ్) అరవల రామకృష్ణ, అంబలవలస (సర్పంచ్) అమ్మాజీ రామారావు, మల్ల చిట్టిబాబు, మల్ల మాధవ నాయుడు, మల్ల రామారావు ,మల్ల రమేష్, మల్ల సురేష్, వజ్జ వెంకట అప్పలనాయుడు, సనపల అప్పన్న, పెద్దనేయాని రాంబాబు, అరంగి అప్పలరాజు, దామిశెట్టి చిన్నవాడు,కూనపు వేణు, మల్ల శివ నారాయణ, మల్ల రమణ, చింతు రమణ, పట్ట రమణ, తదితరులు , వైసీపీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దూదేకుల సంఘం ఆధ్వర్యములో ఉచిత వొడుగుల కార్యక్రమం......



**చాగలమర్రి , మే22( ప్రజాజ్యోతి న్యూస్ );** ఈ నెల 29వ తేదీ శుక్రవారం నాడు నంద్యాల పట్టణం శ్రీనివాస నగర్ లో నూర్ నర్సింగ్ హోమ్ నందు దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మాజీ ఫెడరేషన్ చైర్మన్ (చిన్నపిల్లల స్పెషలిస్ట్) డాక్టర్ పి.బాబన్ ఆధ్వర్యములో తన సొంత నిధులతో దూదే కుల పిల్లలకు , పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా వొడుగుల కార్యక్రమము నిర్వహిం చబోతున్నారు. వొడుగుల అనంతరం పిల్లలకు ట్యాబ్లెట్లు , బ్రెడ్ , ఎర్రటి వస్త్రం వీటన్నిటిని ఉచితంగా అందజేస్తున్నారు.ఈ కార్యక్రమానికి చాగలమర్రి మండల పరిధిలోని దూదేకుల పిల్లలు మరియు పేద ముస్లిం పిల్లలు ఎవరైనా ఉంటే చాగలమర్రి దూదేకుల సంఘం అధ్యక్షుడు లాలయ్య సెల్ : 8498099036 , ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య సెల్ : 9618923501 సెల్ నంబర్లను సంప్రదించి వారితో మీ పేరు నమోదు చేసుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల దూదేకుల సంఘం సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి నెలరాలిన చెట్లు

**- జేసిబి సహాయంతో చెట్లను తొలగించిన విద్యుత్ శాఖ ఏ .ఈ సుధీర్ ,ఎస్. ఐ సత్యన్నారాయణ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం లో పలు గ్రామాలలో శుక్రవారం నాడు ఈదురుగాలులతో ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. దీంతో పొందూరు పంచాయతీ పరిధిలో గల రాపాక జంక్షన్ నుండి చిలకపాలేం వరకు గల రోడ్డుపై ఈదురుగాలులకు రోడ్లపై వృక్షాలు నెలరా లాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తే అవ కాశం ఉండటంతో మండల విద్యుత్ శాఖ ఏ ఈ సుధీర్ ,స్తానిక ఎస్. ఐ సత్యన్నారాయణ తన సిబ్బందితో జేసీబీ సహాయంతో రోడ్లపై పడి ఉన్న చెట్లను తొలగించారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడటం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

**వెలుగు పీడీ నాగేశ్వరరావు**



**రామాపురం మే 22 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండల కేంద్రంలోని వెలుగు కార్యా లయంలో నిర్వ హిం చిన సమావే శంలో స్వయం సహాయక సం ఘాల బలోపే తానికి అన్ని విధాలా కృషి చేయా లని వెలుగు పీడీ నాగేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా వెలుగు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. గ్రామాల్లో నియమితులైన వీఓఏలు తమకు కేటాయించిన స్వయం సహాయక సంఘాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. సంఘాలు తీసుకున్న బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాలు, వ్యక్తిగత రుణాలు సకాలంలో చెల్లించేలా వీఓఏలు, సీసీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు నిరంతరం సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పథకాలు, రుణాల చెల్లింపులు, పొదుపు ప్రాధాన్యత వంటి అంశాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా సంఘాలు నిర్వీర్యంగా మారితే వాటిని పునరుద్ధరించేందుకు సీసీలు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజు, నాగరాజు, రెడ్డి బాబు, గంగాధర్, నరసింహులు పాల్గొన్నారు. అలాగే వీఓఏలు విజయలక్ష్మి, లక్ష్మీదేవి, పల్లవి, శంషాద్ బేగం, మానస, జయరాము, తిరుపాలు, వెంకటేశు, శంకర్ నాయక్, రాజన్న, సుబ్బరాయుడు, అంజనమ్మ, నాగరత్నమ్మ, శిరీష తదితరులు హాజరయ్యారు.

# అల్లెన గ్రామస్తుల చిరకాల వాంఛను నెరవేర్చిన ఎమ్మెల్యే కూన రవికుమార్

- రూ.6 కోట్లతో నిర్మించిన బీటీ రహదారి ప్రారంభం
- మదనాపురం అల్లెన గ్రామాల మధ్య నిర్మించిన భవన నిర్మాణం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్ ,కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- ఈ రహదారి నిర్మాణంతో అల్లేన గ్రామానికి 25 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది
- గ్రామస్తులకు సులభతరమైన ప్రయాణ మార్గం
- గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు
- ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా :ఎమ్మెల్యే రవికుమార్
- గ్రామీణ ప్రాంతాల్లో శరవేగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు
- కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి
- మరిన్ని మౌలిక వసతుల ప్రాజెక్టులను తీసుకువస్తాం : కింజరాపు రామ్మోహన్ నాయుడు







**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గంలోని బూర్జ మండలంలో మదనాపురం నుండి అల్లెన గ్రామం వరకు రూ.6 కోట్ల నిధులతో నిర్మించిన నూతన బీటీ రహదారిని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ తో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణ పనులు కేవలం ఆరు నెలల వ్యవధిలోనే పూర్తికావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్య రంగాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. రహదారి అందుబాటులోకి రావడంతో మదనాపురం, అల్లెనతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత సులభతరం కానుందన్నారు. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తక్కువ సమయంలో తరలించుకునే వీలుతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవల రాకపోకలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడనుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని మౌలిక వసతుల ప్రాజెక్టులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని సుజాత , జాయింట్ కలెక్టర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ , వి.రాంజీ గారు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు , పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరైతయారు. కొత్త రహదారి నిర్మాణంతో తమ ప్రాంతానికి కొత్త ఊపిరి వచ్చిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# భారత్, సైప్రస్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి

భారత్, సైప్రస్‌లు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్, సైప్రస్ అనుబంధం కాలపరీక్షలో పదేపదే నిలుస్తూ వచ్చిందని ఆయన తెలిపారు. ఇప్పుడు భారత్–సైప్రస్ వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుతో ఇరుదేశాల సంబంధాలకు కొత్త ఆశయాలు, కొత్త వేగాన్ని అందించడానికి సిద్ధమయ్యామని చెప్పారు. మే 20 నుంచి భారత పర్యటనలో ఉన్న సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, శుక్రవారం దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ ద్వైపాక్షిక సమావేశం అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో భారత ప్రధాని ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లోకి సైప్రస్ పెట్టుబడులు దాదాపు రెట్టింపు అయ్యాయని, ఇది ఇరుదేశాల మధ్య పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని నరేంద్ర మోదీ తెలిపారు. ఇటీవలె భారత్–యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అనేది రాబోయే రోజుల్లో భారత్ – సైప్రస్‌లకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీని ఊతంతో రాబోయే ఐదేళ్లలో పెట్టుబడులను రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని ఇరుదేశాలు పెట్టుకున్నాయని చెప్పారు.

### ఈ విభాగాల్లో ఎంఓయూలు

భారత్, సైప్రస్‌లు డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఫిన్‌టెక్ నిర్వాహక వ్యవస్థలు, రీసెర్చ్ హబ్‌లు వంటి విభాగాలతో ముడిపడిన పలు అవగాహనా ఒప్పందాల(ఎంఓయూ)పై సంతకాలు చేశాయని ప్రధాని వెల్లడించారు. సంస్థాగత సహకారాలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, ఉమ్మడి శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడంపైనా ఎంఓయూలు కుదిరాయన్నారు. ఇరుదేశాల మధ్య చట్టబద్ధమైన వలసలను



ప్రోత్సహించే, అక్రమ వలసలను అరికట్టే ఒప్పందం ఖరారుకు దృఢమైన ఏకాభిప్రాయాన్ని సాధించడంపైనా ఫోకస్ పెట్టాలని నిర్ణయించినట్లు మోదీ తెలిపారు. భారత్– సైప్రస్ మధ్య రాకపోకలు సాగించే వృత్తి నిపుణుల హక్కుల పరిరక్షణకు త్వరలోనే ఒక సామాజిక భద్రతా ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని నిర్ణయించామన్నారు.

### ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్

"ఉగ్రవాదం కట్టడి కోసం ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసే అంశంపై భారత్– సైప్రస్ మధ్య ఎంఓయూ కుదిరింది. తీవ్రవాద భావజాలం, సరిహద్దు ముప్పులను ఎదుర్కోవడానికి ఈ జాయింట్ వర్కింగ్ గ్రూప్ పనిచేస్తుంది. సైబర్ భద్రత, సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధక నెట్‌వర్క్‌ల బలోపేతం, లక్షిత రక్షణ విస్తరణలలోనూ ఇరుదేశాలు కలిసి పనిచేస్తాయి. భారత్, సైప్రస్‌ల మధ్య స్నేహం బలమైనది. ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్నది. ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన వంటి విలువలకు కట్టుబడి ఉండాలనే ఉమ్మడి నిబద్ధతపై మా భాగస్వామ్యం ఆధారపడి ఉంది. మేం అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను ప్రగాఢంగా గౌరవిస్తాం. ఈ సూత్రాలను పరిరక్షించడానికి భారతదేశం కట్టుబడి ఉంది" అని ప్రధాని మోదీ తెలిపారు.

### భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం– భారత్‌కు మద్దతు : సైప్రస్

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రకటించారు. నేటి ప్రపంచ వాస్తవికతలను ప్రతిబింబించేలా భద్రతా మండలి నిర్మాణంలో మార్పులు జరగాలన్నారు. ప్రపంచ వ్యవహారాల్లో పెరుగుతున్న భారత్ పాత్రకు కూడా తమ మద్దతు ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. సైప్రస్‌ను తిరిగి ఏకీకృతం చేసే ప్రయత్నాలకు భారత్ అందిస్తున్న దీర్ఘకాలిక మద్దతును తాము ఎంతగానో గౌరవిస్తామన్నారు. సైప్రస్ గణతంత్ర రాజ్య స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు స్థిరమైన మద్దతును అందిస్తున్న భారత్‌కు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ధన్యవాదాలు తెలియజేశారు.

### ప్రధాని మోదీ సైప్రస్ పర్యటనతో అద్భుత వేగం

"గత ఏడాది మోదీ సైప్రస్ పర్యటనతో ఇరుదేశాల భాగస్వామ్యం అద్భుతమైన వేగంతో, దృఢ నిశ్చయంతో ముందుకు సాగింది. ఈ భాగస్వామ్యం ఇప్పటికే భద్రత, రక్షణ, సాంకేతికత, ఆవిష్కరణలు, సముద్ర సహకారం, విద్య, ఆర్థిక అనుసంధానం వంటి కీలక రంగాల్లో స్పష్టమైన ఫలితాలను ఇస్తోంది. మౌలిక సదుపాయాలు, నౌకా రవాణా, ఆర్థిక సహకారం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం నేటి సమావేశంలో ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశాం" అని సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ వెల్లడించారు.

# గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేసిన సిఆర్టి సంఘం నాయకులు

**బుట్టాయగూడెం మే22(ప్రజాజ్యోతి):–** రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెన్యువల్ చేయాలని సి ఆర్ టి యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు కలుం వెంకటేశ్ కోరారు. శుక్రవారం ఐటిడిఎ కోట రామచంద్రపురం విచ్చేసిన గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్ భార్గవిని కలిసి సిఆర్టి సమస్యలపై వినతి పత్రాన్ని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి పోసిబాబు తో కలసి అందజేసారు. ఈ సందర్భంగా సిఆర్టి యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1264 మంది ఉపాధ్యాయులు సిఆర్టిలుగా పనిచేస్తున్నారని వారిని2026- 27 విద్యా సంవత్సరం గాను రెన్యువల్ చేయాలని కోరారు. ఈ సమస్యలపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

# భాస్కర్ ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో క్యాంపస్ సెలక్షన్స్ విజయవంతం

**న్యూజిలాండ్ ఏఐ సంస్థలో**
**6 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు**



**రాయచోటి మే 22 ప్రజా జ్యోతి** భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఘన విజయాన్ని సాధించింది. న్యూజిలాండ్‌కు చెందిన ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాప్స్ డిజైన్ సంస్థ సిరీస్ నిర్వహించిన ఈ నియామక ప్రక్రియలో కళాశాలకు చెందిన 6 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బి.టెక్ చివరి సంవత్సరం మరియు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో మొదట రాత పరీక్ష, అనంతరం స్క్రీనింగ్ టెస్ట్, చివరగా ఫైనల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కఠిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సంస్థ ప్రతినిధులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ చైర్మన్ మన్నూరు భాస్కర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సి ఎస్ రెడ్డి మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సుమియా సుల్తానా ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి అవకాశాలు కల్పించిన సిరీస్ సంస్థ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

**ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు:**
సి. సూర్యచరణ్, బి. వర్షిత, సి. రాంబాబు సజిదా ఖానం సయ్యద్ అస్మా భాను పి. హంషిక

# 30రోజుల్లో రీ-నీట్ నిర్వహణ ఓ సవాల్

**జీరో ట్రస్ట్ పాలసీతో ముందుకెళ్తున్న ఎన్‌టీఏ!**

**పేపర్ లీక్ ఎఫెక్ట్– జీరో ట్రస్ట్ పాలసీతో ఎన్‌టీఏ రీ–నీట్ కసరత్తు**


రీ–నీట్ పరీక్షకు నెల కంటే తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా) జీరో ట్రస్ట్ (ఎవరినీ నమ్మకూడదనే) విధానంతో ముందుకెళ్తోంది. పేపర్ లీక్ వివాదం తర్వాత తలెత్తిన అన్ని రకాల లోపాలను సరిదిద్దడానికి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నాయి. ముఖ్యంగా నిఘాను పటిష్టం చేయడం, క్రమబద్ధంగా ఆడిట్ నిర్వహించడం, సోషల్ మీడియాను నిశితంగా పర్యవేక్షించడం లాంటి చర్యలు చేపడుతున్నట్లు ఎన్‌టీఏ వర్గాలు తెలిపాయి. జూన్ 21న రీ–నీట్ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సుమారు 30 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. అందువల్ల ఇంత తక్కువ సమయంలో మళ్లీ పరీక్ష నిర్వహించడం ఒక పెద్ద లాజిస్టికల్ సవాల్? అని ఏజెన్సీ వర్గాలు తెలిపాయి. సాధారణంగా నీట్? లాంటి పెద్ద తరహా పరీక్షల నిర్వహణకు దాదాపు 6 నెలల ముందస్తు సన్నాహాలు అవసరమవుతాయని పేర్కొన్నాయి. పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఒక అధికారి మాట్లాడుతూ, "సమయం వేగంగా అయిపోతోంది. తక్కువ సమయం ఉండడం వల్ల ఏ చిన్న తప్పు జరిగినా, అది పెద్ద విపత్తుగా మారే ప్రమాదం ఉంది" అని అన్నారు.

### లీక్‌పై విద్యార్థుల ఆగ్రహం!

అంతకు ముందు జరిగిన నీట్?–యూజీ ఎగ్జామ్? పేపర్? లీక్ కావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం అయ్యింది. దీనితో ప్రభుత్వం ఆ పరీక్షను రద్దు చేసి, మళ్లీ ఎగ్జామ్ పెడతామని ప్రకటించింది. అంతేకాదు ఈ కేసుపై సీబీఐ విచారణకు ఆదేశించింది. దీనితో సీబీఐ కొందరు ప్రధాన నిందితులను అరెస్టు కూడా చేసింది. దీనిపై ఇంకా దర్యాప్తు జరుగుతోంది. కాగా, నీట్ లాంటి పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగి, దాని పారదర్శకత దెబ్బతిన్నప్పుడు త్వరతగతిన తగిన చర్యలు తీసుకోవడం ఎన్‌టీఏ బాధ్యత అని ఆ ఏజెన్సీ వర్గాలే స్పష్టం చేశాయి. "ఎన్‌టీఏ విద్యార్థులను పదేపదే నిరాశపరచలేదు. ఒక వేళ విద్యార్థుల విషయంలో అలా జరిగితే అది ఏమాత్రం న్యాయం కాదు. అందుకే పేపర్ లీక్ ఉదంతం తర్వాత ఎన్?టీ అంతర్గతంగా అన్నింటినీ సరికొత్తగా మార్చింది. మేను అన్ని నిబంధనలను మరింత పటిష్టం చేశాం. క్రాస్–చెకింగ్? విధానాలను పెంచాం. ఏ చిన్న లోపానికి తావు లేకుండా క్రమబద్ధంగా ఆడిట్? నిర్వహిస్తున్నాం. పేపర్ లీక్ కోసం టెలిగ్రామ్? లాంటి సోషల్ మీడియా ప్లాట్?ఫారమ్?లు వాడుతున్న నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు వాటిపై కూడా నిఘా వేసి నిశితంగా అన్నీ గమనిస్తున్నాయి. న్యాయంగా, పాదర్శకంగా పరీక్ష నిర్వహించేందుకు ఎన్?టీఏ అన్ని చర్యలు తీసుకుంటోంది. అయితే మేము అన్ని విషయాలను బహిరంగంగా వెల్లడించలేము. ఎందుకంటే అది పేపర్ లీకేజీ మాఫియాకు తెలిసి, వారు జాగ్రత్తపడే అవకాశం ఉంది. ఏవైనా లోపాలు ఉంటే వాటిని వాడుకునే ప్రమాదం ఉంది" అని సదరు పేరు చెప్పడానికి ఇష్టపడని అధికారి తెలిపారు.

### ఇంటిదొంగల మాటేమిటి?

నీట్ పరీక్ష పేపర్ సెట్ చేసిన ప్రొఫెసర్లతో సహా అంతర్గత వ్యక్తులే పేపర్ లీక్? చేశారని వచ్చిన ఆరోపణలపై ప్రశ్నించగా, సదరు అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యవస్థలోని దుష్ట శక్తులను (రోగ్ ఎలిమెంట్స్) ఎదుర్కోవడం ఒక సవాల్?తో కూడుకున్న విషయమని అంగీకరించారు. "ఏజెన్సీలో చాలా ఏళ్లుగా పనిచేస్తున్న వ్యక్తులు కూడా మోసానికి ఒడిగట్టవచ్చు. అంతర్గత వ్యక్తులే తప్పు చేస్తే, దానిని అడ్డుకోవడం చాలా సవాల్?గా మారుతుంది. అయితే అలాంటివి మళ్లీ జరగకుండా మేము చర్యలు తీసుకుంటున్నాం" అని అన్నారు.



# పెద్ది ఐటమ్ సాంగ్.. ప్రోమో అదుర్స్..!


రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. ఈ మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో చెర్రీ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కనిపించనుంది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా జూన్ 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. సూపర్ హిట్ ఖాయమంటూ మెగా ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. అంతేకాకుండా ఈ మూవీ ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉందని మేకర్స్ ప్రకటించారు. ఈ ఐటమ్ సాంగ్ కోసం చాలా మంది హీరోయిన్ల పరిశీలించిన మేకర్స్.. చివరికీ కోలీవుడ్ బ్యూటీ శృతిహాసన్‌ను ఎంపిక చేశారు. ఈ సాంగ్‌లో రామ్ చరణ్ సరసన శృతిహాసన్ స్టెప్పులు వేయనుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. హల్లల్లో హల్లల్లో అంటూ సాగే ఈ పాట ప్రోమో చూస్తుంటే మెగా ఫ్యాన్స్‌ను ఊపేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఫుల్ సాంగ్‌ను మే 23న భోపాల్‌లో జరగనున్న ఈవెంట్‌లో రిలీజ్ చేయనున్నారు.

# కోలీవుడ్‌లోకి జాన్వీ కపూర్ గ్రాండ్ ఎంట్రీ .. యువ హీరోతో జత కట్టడంపై భారీ బజ్!

బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్ ఇప్పుడు దక్షిణాది చిత్రసీమలో తన ప్రస్థానాన్ని మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దివంగత అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, ఇప్పటికే టాలీవుడ్‌లో దేవర, పెద్ది సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పుడు ఆమె తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్త సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.తాజా సమాచారం ప్రకారం, విలక్షణ నటుడు విక్రమ్ కుమారుడు, యువ హీరో ధృవ్ విక్రమ్ సరసన జాన్వీ నటించే అవకాశం ఉన్నట్లు కోలీవుడ్‌లో బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు స్టార్ కిడ్స్ తొలిసారి ఒకే చిత్రంలో జంటగా కనిపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరుగుతున్నాయి. ధ్రువ్ విక్రమ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన తదుపరి చిత్రాన్ని యువ దర్శకుడు గణేష్ కే బాబు తెరకెక్కించనున్నట్లు సమాచారం. గతంలో యూత్‌కు బాగా కనెక్ట్ అయిన రొమాంటిక్ కథలతో ఆకట్టుకున్న దర్శకుడు, ఈసారి కూడా ప్రేమ, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలను కలిపిన ఒక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కథను నేటి యువతకు దగ్గరయ్యేలా రూపొందిస్తున్నారని, ఇందులో ప్రేమకథతో పాటు బలమైన భావోద్వేగ అంశాలు కూడా ఉండనున్నాయని టాక్ వినిపిస్తోంది. జాన్వీ గ్లామర్ ఇమేజ్‌తో పాటు ధ్రువ్ నటన శైలిని దృష్టిలో పెట్టుకుని కథను డిజైన్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అలాగే ఈ చిత్రానికి భారీ నిర్మాణ విలువలు ఉండనున్నాయని సమాచారం. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను గ్రాండ్ స్కేల్‌లో నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. విజువల్స్, మ్యూజిక్, టెక్నికల్ అంశాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను రూపొందించాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని టాక్.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ ఫైనలైజేషన్, లొకేషన్ ఎంపిక వంటి పనులు చివరి దశకు చేరుకున్నాయని సమాచారం. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా ఆసక్తికర అంశం ఏమిటంటే.. ఈ సినిమాను కేవలం తమిళ భాషకే పరిమితం చేయకుండా మల్టీ-లాంగ్వేజ్ విడుదల దిశగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేసే అవకాశాలను మేకర్స్ పరిశీలిస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.



# సత్యదేవ్ కొత్త సినిమా.. 'సమవర్తి' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్!



టాలీవుడ్ నటుడు సత్యదేవ్ సరికొత్త యాక్షన్ మోడ్‌లోకి మారిపోయాడు. ఆయన హీరోగా నటిస్తున్న 16వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తాజాగా వచ్చింది. ఈ చిత్రానికి 'సమవర్తి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ అదిరిపోయే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని ఒక పవర్‌ఫుల్ ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్ చేతిలో గొడ్డలి పట్టుకుని, మునుపెన్నడూ చూడని రీతిలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. ఒక వైల్డ్ రైడ్‌లా సాగే ఈ కథలో సత్యదేవ్ పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని చిత్రబృందం పేర్కొంది. రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత అఫీషియల్ బ్యానర్లపై జక్కిడి శివ, శశిధర్ సంయుక్తంగా ఈ హై-బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ వైల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌లో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్ తదతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# కేన్స్‌లో మరోసారి మెరవనున్న ఐశ్వర్య రాయ్.. రూమర్లకు చెక్ పెట్టిన మాజీ ప్రపంచ సుందరి!



ప్రపంచ సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించే ప్రతిష్మాత్మక కేన్స్ చలనచిత్రోత్సవం ప్రతి ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ వేడుకల్లో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఎప్పుడూ తన ప్రత్యేక శైలి, అద్భుతమైన దుస్తులతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటారు. అయితే ఈసారి ఆమె కేన్స్ వేడుకలకు హాజరుకావడం లేదంటూ గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలు వైరల్ అయ్యాయి. ఈ ప్రచారంతో అభిమానుల్లో నిరాశ నెలకొనగా, ఇప్పుడు ఆ ఊహాగానాలకు ఐశ్వర్య స్వయంగా తెరదించారు. తాజాగా ఆమె తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరినట్లు సమాచారం . దీంతో కేన్స్ చలనచిత్రోత్సవం చివరి రోజు కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నట్లు స్పష్టత వచ్చింది. ఈ వార్తతో అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ప్రతీ ఏడాది ఒక ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ తరఫున కేన్స్ వేదికపై సందడి చేసే ఐశ్వర్య, ఈసారి ఆ బ్రాండ్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. ఆమె స్థానంలో బాలీవుడ్ నటి అలియా భట్ పాల్గొననున్నారంటూ కూడా వార్తలు వినిపించాయి. దీంతో ఐశ్వర్య అభిమానులు నిరాశ వ్యక్తం చేశారు. అయితే తాజాగా ముంబయి విమానాశ్రయంలో ఐశ్వర్య కనిపించడంతో ఆ వార్తలకు పూర్తిగా తెరపడింది. ఇప్పుడు ఆమె కేన్స్ రెడ్ కార్పెట్‌పై ఎలాంటి రూపంలో కనిపించనున్నారనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. గతంలో ఎన్నో సందర్భాల్లో తన వినూత్నమైన ఫ్యాషన్ ఎంపికలతో ఆమె ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. 2002లో తొలిసారిగా కేన్స్ చలనచిత్రోత్సవానికి హాజరైన ఐశ్వర్య అప్పటి నుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేక శైలితో ఆకట్టుకుంటూనే ఉన్నారు. ముఖ్యంగా గతేడాది భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా చీరలో కనిపించిన ఆమె అందరి ప్రశంసలు అందుకున్నారు. నుదుటిపై సింధూరంతో కనిపిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె ప్రతి ఏడాది కేన్స్ వేదికపై చేసే సందడి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంటుంది. ఇప్పుడు మరోసారి ఆమె రెడ్ కార్పెట్‌పై ఎలాంటి శైలితో అభిమానులను ఆకట్టుకుంటారో అన్న ఆసక్తి సినీ, ఫ్యాషన్ వర్గాల్లో నెలకొంది. అభిమానులు కూడా ఐశ్వర్య ప్రత్యేక లుక్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సూర్యకు సెన్సేషనల్ కంబ్యాక్.. బాక్సాఫీస్‌పై దండయాత్ర రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. కథ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కలిసి సినిమాను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసినట్టు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పుడు అందరి చూపు ఒక్కటే ..'కరుప్పు' రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా? లేక అంతకుమించి కొత్త రికార్డులకు శ్రీకారం చుడుతుందా అన్నది చూడాలి.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,